ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 15, జూన్ 2024 | 16 పేజీలు




## ప్రాజెక్టులకు భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి




జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

16లో..

# ఎమ్మెల్యేకి ఉద్యోగుల సహాయనిరాకరణ



**సత్తుపల్లి-ప్రభాతవార్త:** సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా.రాగమయి దయానంద్ కు పాలనాయంత్రాంగం సహకరించడంలేదా అంటే.. అవుననే సమాధానాన్ని ప్రస్తుత పోకడలే చెబుతున్నాయి. నిజంగా ఇది ఆమోదయోగ్యం కాదు. ఆహ్వానించదగ్గ పర్యవసానం అంతకన్నా కాదు. లక్షలాది మంది ఎన్నుకున్న ప్రతినిధి ఆమె. పైగా ఈ కుటుంబానికంటూ ఒక ఘన రాజకీయ నేపథ్యం ఉన్నది. చేతనైనంలో అందరికీ మేలే చేసిన వ్యక్తిత్వాలు వారి సొంతం. అన్నింటికన్నా మించి ఆమె ఎమ్మెల్యే. అయినా కొన్ని కీలక ప్రభుత్వ శాఖల అధికారులు వారిపట్ల వ్యవహరిస్తున్న తీరు ఆక్షేపణీయం.

- సత్తుపల్లిలో లెక్కలేని తనం మితిమీరింది
- రాగమయి ఆరోపణలకు ఇరిగేషన్ కౌంటర్ ఎటాక్
- వేంసూరు రెవెన్యూ ప్రవర్తనపై కాంగ్రెస్ శ్రేణుల్లో ఆందోళన
- ఇలా అనేక అంశాల్లో ఆమె మాట బేఖాతర్
- సరిదిద్దుకోకుంటే రాజకీయంగా నష్టం తప్పదు

2 లో..

# విద్యాశాఖ తింగరితనం



**శ్వారావుపేట-ప్రభాతవార్త:** స్తుత విద్యాసంవత్సరంలో ప్రభుత్వ పాఠ్యపుస్తకాల ముద్రణ-పంపిణీ విషయంలో గతం కన్నా చాల అడ్వాన్స్‌గా ఉన్నామంటూ రేవంత్ సర్కార్ నాల్గురోజుల క్రితం ంనంగా చెప్పుకున్నది. ఇది నిజం . ఐతే రాష్ట్ర విద్యాశాఖ చేసిన ర్వాకం ఈశాఖకు అప్రదిష్ట చ్చిపెట్టింది. 1 నుంచి 10 రగతుల దాకా ముంద్రించి డిస్ట్రిబ్యూట్ చేసిన తెలుగువాచకాల్లో సరిదిద్దలేని తప్పు దొర్లింది. పుస్తకాల ముందు మాట పేజీలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సందేశాన్ని ప్రచురించి, నాలిక్కరుచుకున్నారు.

వివరాలు 2వ పేజీలో

- మాజీ సిఎం కెసిఆర్ పేరుతో పాఠ్య పుస్తకాలు
- 1 నుంచి 10 తరగతుల వరకూ ఇదే తంతు
- 25లక్షల కాపీలు ఉపసంహరించుకున్న రేవంత్ సర్కార్
- ఈశాఖ ముఖ్యమంత్రి చేతుల్లోనే ఉంది
- రూ.10కోట్లకు పైగా ప్రజాధనం వృధా
- విద్యార్థులకు మళ్ళీ అందేదెప్పుడు
- వాళ్ళు చదువుకునేదెప్పుడు
- పాలనలో తడబడుతున్న ప్రభుత్వం

10లో..



# అటవీశాఖలో అక్రమార్కులు

- కలప అక్రమ రవాణాలో భారీగా ముడుపులు
- వద్దిపేట కేంద్రంగా జోరుగా కలప స్మగ్లింగ్
- అటవీ శాఖ ఉద్యోగస్తుల కనుసన్నల్లోనే వ్యాపారం...?
- పట్టించుకోని ఉన్నతాధికారులు
- భారీగా పట్టుబడుతున్న టేకు కలప
- నిఘా పెడితే గుట్టు రట్టు

**చర్ల ప్రభాతవార్త:** అటవీ శాఖలో పనిచేసే కొందరు ఉద్యోగులు కాసులకు కక్కుర్తి పడి కలప స్మగ్లర్లతో చేతులు కలిపి అటవి శాఖలో రక్షకులే భక్షకులు అయ్యారు. ఆ శాఖలో పని చేసే కొందరు స్థాయి ఉద్యోగులు స్థానిక కార్పెంటర్లు కలప స్మగ్లర్లతో చేతులు కలిపి ఈ అక్రమ వ్యాపారం గుట్టుచప్పుడు కాకుండా సాగిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఏజన్సీ ప్రాంతంలో విరివిగా లభ్యమయ్యే విలువైన టేకు కలపకు బహిరంగ మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉండటంతో అక్రమార్కులకు వరంగా మారింది. ఇదే అదునుగా భావించిన కొందరు స్థానిక కలప వ్యాపారులు అటవి శాఖలో కొందరు ఉద్యోగులు కార్పెంటర్లతో చేతులు కలిపి వివిధ రూపాల్లో కలపను తయారు చేసి రవాణాకు పాల్పడుతున్నారు. ఏజన్సీ ప్రాంతంలో పెద్ద ఎత్తున సాగుతున్న చీకటి దందాలో లక్షలాది రూపాయలు చేతులు మారుతున్నాయి.

8లో..




# బోగస్ ఆస్తిపత్రాలతో బురిడీ

- 32మంది నుంచి రూ.280కోట్లు కొల్లగొట్టిన రవీంద్రనాద్ సింగు
- మహిళల సొత్తుతో ఉడాయించిన మోసగాడు
- విలేకరుల సమావేశంలో బాధితులు

**ఖమ్మం, జూన్ 14, ప్రభాతవార్త:** బోగస్ ఆస్తిపత్రాలు కుదవపెట్టి రూ.2కోట్ల 18లక్షలు భారీ మొత్తం కొల్లగొట్టి మహిళల బతుకుల్ని రోడ్డుపాలు చేసి పరారైన మోసగాడు క్షత్రియ రవీంద్రనాద్ సింగ్‌ను కఠినంగా శిక్షించాలని బాధిత మహిళలు కనకపూడి లక్ష్మి, ఆళ్ల నాగేంద్రమ్మ, ఎగ్గనం పద్మ, కొనకండ్ల ఉషారాణి, కొనకండ్ల పద్మ తదితర మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ శాంతినగర్ మిషన్ హాస్పిటల్ రోడ్, పోలీస్ లైన్ పరిసర ప్రాంతాలకు చెందిన 32మంది పేద,మధ్యతరగతి మహిళల నుంచి డబ్బు కాజేసిన మోసగాడి గురించి మహిళలు వివరించారు.

# విద్యాశాఖ తింగరితనం

(మొదటి పేజీ తరువాయి..)

ఆ సందేశ సారమిలా సాగింది. "పుస్తకాల రూపకల్పనలో ఎప్పటికప్పుడు సలహాలందించి తమను ప్రోత్సహించిన గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారికి, విద్యాశాఖామంత్రి కడియం శ్రీహరి గారికి, ఇతర ఉన్నతాధికారులకు మా ధన్యవాదాలు". అంటూ రాష్ట్రవిద్యాపరిశోధనా సంస్థ వారు 07.01.2023 తేదీనాడు ఇచ్చిన స్క్రిప్ట్‌నే ప్రస్తుత పాఠ్యపుస్తకాల్లో మొదటి పేజీలో పరిచేసి, రాష్ట్ర విద్యాశాఖ తన మొద్దునిద్రని చాటిచెప్పింది. 25లక్షలకు పైగా పుస్తకాలు రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకూ చేరిపోవడం, ప్రారంభ తొలిరోజున వాటిని పిల్లలకు పంచేయడం చకచకా జరిగిపోయాయి. ప్రభుత్వం చేతికొచ్చి ఆరు మాసాలు దాటుతున్నది. ఇంత సమయం దొరికినప్పుడు కనీసం ఏం జరుగుతున్నదో చూసుకోవద్దా. పైగా ఈ శాఖ ముఖ్యమంత్రి వద్దనే ఉన్నది. ఆయనకు ఇలాంటి చిన్నచిన్న విషయాలు చూసుకునే తీరిక ఉండదు. అందువల్ల సెక్రటరీ స్థాయి అధికారులు దృష్టిపెట్టాలి కదా. ఎందుకంత నిర్లిప్తత అసలు సర్కారోలోపల ఏం జరుగుతున్నది. పాలనమీదా, యంత్రాంగం మీదా ప్రభుత్వానికి పట్టు ఇంకా చిక్కలేదా ఏంటి.

### 25లక్షల ప్రతుల ఉపసంహరణ

సరే పొరబాటో గ్రహపాటో తప్పు జరిగిపోయింది. ముందుమాటలో ఏ ముఖ్యమంత్రి ఉన్నారనేది విద్యార్థినీ విద్యార్థులకు అవసరంలేని విషయం. వాళ్ళకు కావాల్సింది అందులోని పాఠ్యాంశాలు మాత్రమే. కాబట్టి దీన్ని అక్కడికి వదిలేసినా బాగుండేది. ఇంత చర్చకు దారితీసి ఉండేది కాదు. ఎవరు సలహాలిస్తున్నారో తెలియదుగానీ, బయటకు వెళ్లిపోయిన 25లక్షల పుస్తకాలను ఉపసంహరించుకుంటూ, వాటిని వెనక్కి తెప్పించమని ఆర్డర్ వేశారు. పంతుళ్ళంతా ఇప్పుడు అదే పనిలో పనిచేస్తున్నారు. వీటన్నింటినీ తిరిగి కలెక్టచేసి, ప్రభుత్వానికి తిరిగి పంపించి, మళ్ళీ కొత్త పుస్తకాలు ముద్రితమై, కొత్త ప్రతులు స్కూళ్ళకు చేరడానికి ఎంత సమయం పడుతుంది. విద్యార్థులు ఎంత సమయాన్ని కోల్పోతారు. ఇవన్నీ ఎందుకు ఆలోచించడంలేదు. గరిష్ఠంగా ఈ తప్పువల్ల రూ.10కోట్లకు పైగా డబ్బు వృధా అయినట్లే. దీనికి రవాణా ఖర్చులు అదనం. ఈశాఖని ముఖ్యమంత్రే స్వయంగా చూస్తున్నందున వీళ్ళు చేసిన పనికి ఆయన బాధ్యత వహించాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ నేపధ్యంలో బిఆర్ఎస్ లో విద్యామంత్రిగా చేసిన సబితా ఇంద్రారెడ్డి ఒక వాంగ్మూలం ఇచ్చారు. తమిళనాడులో స్టాలిన్ ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టాక, అప్పటికే మాజీ సిఎం జయలలిత ఫోటోలతో కొనుగోలు చేసిన స్కూల్‌బ్యాగులను స్టాలిన్ యదావిధిగా పంపిణీ చేశారని, ఎవరి పేరుంటే ఏమిటి, పిల్లలకు కావాల్సింది మౌలికసదుపాయాలు మాత్రమే అనే పెద్దమనసుతో ఆయన జయలలిత బొమ్మలతో ఉన్నవాటినే పంపిణీ చేసి పెద్దమనసు చాటుకున్నారని, ఇక్కడ కూడా అలా వ్యవహరించి ఉంటే బాగుండేదని, ఆమె అన్నారు. ఆలోచిస్తే ఇది సమంజసమేగా.

### స్కూళ్ళ తాళాలు తీసే దిక్కులేదు

ప్రభుత్వ స్కూళ్ళ నిర్వహణ అస్తవ్యస్తంగానే ఉన్నది. స్వీపర్ల ఉద్యోగాలు ఏనాడో పీకేయడంతో, ఉదయం పాఠశాల గది తాళాలు తీసి కాస్త ఊడ్చే దిక్కే లేకుండా పోయింది. ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థినీ విద్యార్థులే సఫాయి వర్కర్లుగా మారి శ్రమదానం చేస్తున్నారు. ఇది మరీ అన్యాయం. కొన్ని ప్రధాన పాఠశాలల్లో మాత్రం పంచాయతీ శ్రామికులు కాస్త వరండా ఊడ్చిపెడుతున్న పరిస్థితులు ఉన్నప్పటికీ, ఇప్పుడు వాళ్ళకి కూడా వేతనాలు లేకపోవడంతో ఆ కాస్త వెసులుబాటూ లేదిప్పుడు. ఇదీ మన ప్రభుత్వ విద్యావ్యవస్థ అవస్థ.

# ఎమ్మెల్యే కి ఉద్యోగుల సహాయనిరాకరణ

(మొదటి పేజీ తరువాయి..)

ఇలాంటి విషయాలు బహిరంగంగా చెప్పుకునేవి కాదు. కానీ యంత్రాంగం కట్టు తప్పుతున్నది. మునుపెన్నడూ లేని రీతిలో తిరుగుబాటు ధోరణి వారిలో కట్టలు తెంచుకుని ప్రజాహితానికి చేటు తెచ్చేదశకు చేరుకోవడంతోనే విధిలేక ప్రభాతవార్త ఆ అంశాన్ని వెలుగులోకి తెస్తున్నది. ఒకరిని తక్కువ చేయడమో వేరొకరికి బాసటగా నిలబడ్డమో మా ఉద్దేశ్యం కాదని గమనించ మనవి.

### ముందుగా ఇరిగేషన్ తెంపరితనం చూద్దాం

సత్తుపల్లి లో ఇప్పుడు తామరచెర్వు పనుల అవినీతి వివాదం తారాస్థాయికి చేరింది. బిఆర్ఎస్ హయాంలో ఇందులో రూ.3కోట్లకు పైగా నిధులతో పనులు చేశారు. సిల్ట్, సుందరీకరణ, కోసం ఇంతపెద్దమొత్తంలో ప్రభుత్వం గ్రాంటు ఇచ్చింది. పూడిక తీత సక్రమంగా జరిగిందా దగా చేశారా అనేది ఇప్పుడు ఆరోపణలు చేసినా, దాన్ని రుజువు చేయలేరు. కాకపోతే బయటకు కనిపించే సుందరీకరణలోని అంశాలైనా వాకింగ్ ట్రాక్ లోని నాసిరకం స్పష్టంగా కనిపిస్తున్నది. టైల్స్ అమరికలో వాగు మట్టి వాడారని ఓ ఇరిగేషన్ ఇంజనీరే ప్రభాతవార్త వద్ద వ్యాఖ్యానించారు. సరే ఈ ఆరోపణలు క్రమంలో ఈమధ్యన ఎంఎల్ఏ రాగమయి చెరువుని సందర్శించి అవినీతి జరిగిందని అభిప్రాయపడుతూ, విజిలెన్స్ విచారణ జరిపిస్తానని ప్రకటించారు. ఆ మరుక్షణమే ఓ సీనియర్ అధికారిని దీనిపై వివరణ కోరేందుకు ప్రయత్నించగా, ఆయనలో చాలా నిర్లక్ష్య ధోరణి కనిపించింది. "విజిలెన్స్ విచారణ వేసుకుంటే మాకేమైనా భయమా ? ఈ పనులు నిబంధనలకు అనుగుణంగానే ఉన్నాయనడానికి తన వద్ద 70 పేజీల సాంకేతిక సాక్ష్యం ఉన్నది. ఎంఎల్ఏ చేసిన ఆరోపణలు సత్యదూరం" అంటూ కట్టుతప్పి మాట్లాడారు. ఆయన అన్నది నిజమే కావచ్చు. రేపు విచారణ జరిగినప్పుడు ఇవన్నీ చూపిస్తే సరిపోతుంది. కానీ ఇలా స్థాయి మరచి వ్యాఖ్యానించడం, ప్రోటోకాల్‌ని విస్మరించి ప్రవర్తించడం, ఎంఎల్ఏ అనే కనీస మర్యాద ఇవ్వకపోవడం నిజంగా బాధాకరం. టైల్స్‌ని వాగుమట్టితో పేర్చి ఉండవచ్చని ఆ ఇంజనీరే మావద్ద చెప్పారు. సిమెంట్ వాడకుండా మట్టితో ఎలా పనులు చేస్తారు. అంటే ఈ మొత్తం 3కోట్ల పని ఆద్యంతం అవినీతిమయమే అనే ఆరోపణలకు బలం చేకూరుతున్నది.

### వేంసూరు రెవెన్యూ సంగతేంది

వేంసూరు మండలం గుండా నిర్మితమవుతున్న గ్రీన్‌ఫీల్డ్ హైవే మట్టి అవసరాలకోసం పరిసరాల్లోని సాగునీటి చెరువుల్లో నిర్ణీత లోతుమేరకు మాత్రమే తవ్వితీసుకోడానికి అనుమతి ఉన్నది. సంబంధిత నిర్మాణ సంస్థ ఈ నిబంధనలు కాలరాసి, చెరువుల్లో గోతులు పెట్టేస్తున్న క్రమంలో, ఆయకట్టు దారులు ఎంఎల్ఏ రాగమయికి ఫిర్యాదు చేశారు. దీంతో ఆమె రెండు రోజుల క్రితం క్షేత్రస్థాయిలో వాస్తవాలను పరిశీలించారు. తవ్వకాలకు వినియోగిస్తున్న జెసిబిలు, ట్రక్కులను సీజ్ చేయాలని, రెవెన్యూని ఆదేశించినా, తహశీల్దార్ పట్టించుకోలేదు. ఏదో మొక్కుబడిగా ఒక ట్రక్కుని మాత్రమే సీజ్ చేసి మమ అనిపించారు. దీనిపై మళ్ళీ ఆయకట్టు దారులు నిలదీయడంతో, ఎంఆర్ఓ తెంపరితనం బయట పడిందనే ఆరోపణలు కాంగ్రెస్ శ్రేణులనుంచే వినిపిస్తున్నాయి. ఎంఎల్ఏ చెప్పినా మీకు లెక్కలేదా అంటూ వారు తీవ్ర అసహనానికి గురవుతున్నారు.

### ఎర్రమట్టి నివేదికల్లో మరీ బరితెగింపు

ఇదే క్రమంలో సత్తుపల్లి లో ఎర్రమట్టి తవ్వకాల వ్యవహారం ఆమధ్య చాలా దుమారాన్ని రేపింది. దీనిపై ఓ కీలక ప్రభుత్వ శాఖ సర్కారుకి నివేదిక అందించింది. ఇందులో పేర్కొన్న అంశాలు పరిస్థితి అదుపుతప్పిందనడానికి నిలువెత్తు నిదర్శనంగా ఉన్నాయి. ఎంఎల్ఏ రాగమయి ప్రధాన అనుచరులే మట్టి మాఫియాకు నాయకత్వం వహిస్తున్నారని, ఇందులో ఆమె ప్రమేయాన్ని కూడా పరోక్షంగా ప్రస్తావిస్తూ ఆ రిపోర్ట్ తయారయింది. అంతే కాదు అత్యంత గోప్యంగా ఉండాల్సిన ఈ భాగోతం కొన్ని పత్రికల్లో ప్రముఖతమైంది. దీంతో నానా రభస జరిగింది. అసలు ఈ రహస్య నివేదిక ఎలా లీకయిందంటూ స్వయంగా ఆమె భర్త కాంగ్రెస్ సీనియర్ నాయకులు దయానందే ఒ ప్రముఖుని వద్ద వాపోయారు. పైగా తమ ప్రభుత్వంలోని యంత్రాంగమే తమకు వ్యతిరేకంగా లేనిపోని అభూత కల్పనలు పోగేసి, ఇలా బరితెగించడమేంటని, ఆయన నొచ్చుకున్నారు. ఇలాంటి సంఘటనలు కోకొల్లలు. ఇప్పుడే ఇలా ఉంటే రాబోయే నాలుగున్నరేళ్ళలో ఇంకెన్ని అవమానాలు భరించాలోనంటూ క్యాడర్ గగ్గోలు పెడుతున్నది. చివరిగా అందరూ ఆలోచించాల్సింది ఆలోచించి ఆకళింపు చేసుకోవాల్సిన అంశం ఇందులో ఒకటి నిగూఢంగా ఉన్నది. "ఇది పూర్వం మా అడ్డా. ఈ గడ్డమీద వేరొకరి వైభోగాన్ని చూడటానికి మా మనసులు అంగీకరించాలి కదా". అనే ధోరణులేమైనా డామినేట్ చేస్తున్నాయేమో ఓ కన్నేసి ఉంచడం మంచిది.

# అటవిశాఖలో అక్రమార్కులు

(మొదటి పేజీ తరువాయి..)

### టేకు కలపకు నిలయం మన్యం ప్రాంతం..

భద్రాచలం నియోజకవర్గంలోని చర్ల, దుమ్ముగూడెం, వెంకటాపురం, వాజేడు మండలాల పరిధిలోని అటవి ప్రాంతంలో విలువైన టేకు చెట్లు విరివిగా ఉంటాయి. సరిహద్దు ఛత్తీస్‌ఘఢ్ అటవి ప్రాంతంలోను అపారమైన టేకు వృక్షాలు ఉన్నాయి. గృహోప పరికాలు గుమ్మాలు తలుపులు ఇతర సామాగ్రిలో కలపను అధికంగా వినియోగిస్తుంటారు. అయితే బహిరంగ మార్కెట్లో టేకు కలపకు విపరీతంగా డిమాండ్ ఉండటంతో స్మగ్లర్ల చూపు ఇటువైపు మళ్లింది. కొందరు స్థానిక కార్పెంటర్ల ద్వారా కలప స్మగ్లింగ్ చేసే వారితో పరిచయాలు పెంచుకొని కలప స్మగ్లింగ్ పాల్పడుతున్నట్లు తెలిసింది. ఈ అక్రమ రవాణాలో కొందరు అటవిశాఖ సిబ్బంది హస్తం ఉన్నట్లు సమాచారం. కలప స్మగ్లర్లు ఇచ్చే ముడుపులకు ఆశపడి కొందరు ఉద్యోగులు అక్రమాలకు పాల్పడుతూ అటవి శాఖకే మచ్చ తెస్తున్నారు. ఈ తతంగం గత కొంతకాలంగా సాగుతున్నా సిబ్బందిపై క్షేత్రస్థాయిలో అటవిశాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే కలప స్మగ్లింగ్ యధేచ్ఛగా సాగుతుందని తెలుస్తుంది.

### కలప అక్రమ రవాణా ఇలా...

టేకు కలప రవాణాలో స్మగ్లర్లు వివిధ రూపాల్లో తరలిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో నడిచే ఇసుక క్వారీలకు వచ్చే ఇసుక లారీల్లో ఈ ప్రాంతం నుండి ఖమ్మం, వరంగల్, హైదరాబాద్ వంటి పట్టణాలకు భారీగా అక్రమ కలప రవాణా సాగుతుంది. ఇసుక లారీల్లో అడుగున టేకు దిమ్మలు పేర్చి పైన ఇసుక లోడ్ చేసుకొని వెళ్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ తంతు అర్థరాత్రి సమయంలో సాగుతుంది. గోదావరి ఫెర్రీ పాయింట్లు అయిన సుబ్బంపేట, ఎదిర పెద్దిపల్లి, దేవరపల్లి, కుదునూరు గ్రామాల మీదుగా గోదావరి దాటించి మణుగూరు, జానంపేట, రాజుపేట, సాంబాయిగూడెం, బయ్యారం గ్రామాల మీదుగా పట్టణాలకు అక్రమ కలప రవాణా సాగుతుంది. కలప స్మగ్లర్లు ఆయా ప్రాంతాల మీదుగా కలప రవాణా చేస్తున్న సమయంలో అటవి శాఖ దాడులు చేసే పట్టుకున్న సందర్భాలు నామమాత్రంగానే ఉన్నాయి. అప్పుడప్పుడు దాడులు జరుగుతున్నా కేవలం కంటితుడుపు చర్యలు గానే మిగిలాయి.

### సిబ్బంది కన్నుసన్నల్లోనే వ్యాపారం

అటవీ శాఖలో పనిచేసే సిబ్బంది అండదండతోనే అక్రమ కలప రవాణా సాగుతుంది. కలప విరివిగా లభించే ప్రాంతాలలో పనిచేసే కొందరు ఉద్యోగులు, స్థానిక కలప వ్యాపారులతో చేతులు కలిపి ఈ దందాకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. చర్ల రేంజ్ పరిధిలో పూసుగుప్ప, పెదముడిసిలేరు, సుబ్బంపేట, కుర్నపల్లి, అటవీ ప్రాంతంలో టేకు వృక్షాలు అధికంగా ఉన్నాయి. ఈ ప్రాంతాలపై కన్నేసిన కలప స్మగ్లర్లు అక్రమాలకు పాల్పడుతున్నారు. మరో పక్క సరిహద్దు ఛత్తీస్‌ఘఢ్ ప్రాంతం నుంచి అధిక మొత్తంలో టేకు కలప అక్రమ రవాణా సాగుతుంది. అటవీ శాఖలో పనిచేసే కొందరు ఉద్యోగులు కలప అక్రమార్కులతో కలిపి గుట్టుగా జరిగే వ్యాపారానికి సహకరిస్తూ భారీగా వెనకేస్తున్నట్లు వినికిడి.

### వద్దిపేట కేంద్రంలో కలప రవాణా

మండలంలోని పూసుగుప్ప కుర్నపల్లి పంచాయతీ పరిధిలోని గత కొంతకాలంగా కలప అక్రమ రవాణా సాగుతుంది. భారీ ఎత్తున జరుగుతున్న కలప స్మగ్లింగ్‌లో అటవీ శాఖ సిబ్బంది హస్తం ఉన్నట్లు తెలుస్తుంది. పెద్ద ఎత్తున సాగుతున్న చీకటి దందాలో అటవీ శాఖలో కొందరు ఉద్యోగుల ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా గురువారం పూసుగుప్ప పంచాయతీ పరిధిలోని వద్దిపేట స్మగ్లర్లు దాచిపెట్టిన భారీ టేకు దిమ్మలను అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకుని రేంజ్ కార్యాలయానికి తరలించారు.

### నిఘా పెడితే గుట్టురట్టు

అటవీ శాఖలో గుట్టుగా సాగుతున్న చీకటి వ్యాపారంపై ఆ శాఖ ఉన్నతాధికారులు దృష్టి సారిస్తే కలప స్మగ్లర్లకు ఎవరు సహకరిస్తున్నారో ఎవరి పాత్ర ఏ మేరకు ఉందో అన్న నిజాలు నిగ్గు తేలిస్తే ఇంటి దొంగలు గుట్టు బట్టబయలు అయ్యే ఆస్కారం ఉంది.

### అక్రమ కలప పట్టివేత

చర్ల మండలంలో రెండు రోజుల వ్యవధిలో సుమారు రూ.8లక్షల విలువైన టేకు కలపను అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం టిప్పర్లో అక్రమంగా తరలిస్తున్న రూ.6,50వేల విలువైన కలపను లెనిన్ కాలనీ శివారులో అటవీ శాఖ సిబ్బంది పట్టుకున్న విషయం విధితమే. కలప పట్టుకున్న గంటల వ్యవధిలో అదే రోజు రాత్రి దండుపేట సమీపంలో బొలెరో పికప్‌లో అక్రమంగా తరలిస్తున్న నాలుగు భారీ టేకు దిమ్మలను అటవీ శాఖ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న కలప విలువ రూ.1,20వేలు ఉంటుందని అటవీ శాఖ అధికారులు తెలిపారు. ఒక్క రోజులో రూ.8లక్షల కలపను అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారంటే ఈ ప్రాంతంలో పెద్ద మొత్తంలో కలప స్మగ్లింగ్ జరుగుతుంది అనడానికి నిదర్శనమే. ఏజెన్సీ ప్రాంతంలో గుట్టు చప్పుడు కాకుండా సాగుతున్న కలప అక్రమ రవాణాపై ఉన్నతాధికారులు స్పందించి చీకటి వ్యాపారంలో బాగస్వాములు ఎవరు ..? వారికి సహకరించేది ఎవరు..? అన్న కోణంలో విచారించి టేకు కలప అక్రమ రవాణాను అరికట్టి విలువైన టేకు వృక్షాలు స్మగ్లర్ల వేటుకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత అటవీ శాఖ ఉన్నతాధికారులకు ఎంతైనా ఉంది.





# స్వాతంత్ర్య సమరయోధుడు కొత్త జనార్దనరావు మృతి

**-ఆర్యవైశ్య సంఘం నాయకులు,**

**వివిద రాజకీయ పార్టీల నేతలు నివాళి**

*నేలకొండపల్లి, జూన్ 14 ప్రభాతవార్త:*

గాంధేయవాది, స్వాతంత్ర్య సమరయోధుడు, ఆర్యవైశ్య మహాసభ ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షుడు, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కార్యవర్గసభ్యుడు, నేలకొండపల్లి మండల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు కొత్తా జనార్దనరావు (84) శుక్రవారం ఉదయం అనారోగ్యంతో ఖమ్మంలోని ప్రయివేట్ హస్పిటల్‌లో మృతి చెందారు. మృతుడు కొత్తా జనార్దనరావు భౌతికకాయంను నేలకొండపల్లి లోని ఆయన స్వగృహంకు బంధువులు తరలించారు. మృతుడు కొత్తా జనార్దనరావు భౌతికాయం నుంచి కళ్ళను ఖమ్మం నేత్రనిధికి దానంగా ఇచ్చారు. మృతుడు కొత్తా జనార్దనరావుకు ముగ్గురు కుమారులు కాగా ఇద్దరు కుమారులు మృతి చెందారు. ఒక కుమార్తె ఉన్నారు. గత కొద్ది నెలల క్రితం సతీమణి మృతి చెందారు. నేలకొండపల్లి మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడుగా, భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి ట్రస్టు బోర్డు డైరక్టర్‌గా కొత్తా జనార్దనరావు గతంలో పలు పదవుల బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించారు. అలాగే, నేలకొండపల్లి లైన్స్‌క్లబ్, వాసవి క్లబ్, భక్తరామదాసు సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులలో ఒకరుగా ఆయన పని చేసి పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించారు. కొత్తా జనార్దనరావును ఆర్యవైశ్య భీష్ముడుగా ఆర్యవైశ్య



కులస్తులు ముద్దుగా పిలుస్తారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న కొత్తా జనార్దనరావును వైద్యం నిమిత్తం ఖమ్మం లోని ప్రయివేట్ హస్పిటల్ చేర్పించి వైద్య చికిత్సలు అందిస్తుండగా మృతి చెందారుని బంధువులు చెప్పారు. కొత్తా జనార్దనరావు భౌతికకాయంను పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు, వివిద రాజకీయ పార్టీల నాయకులు, ప్రముఖులు, అభిమానులు, బంధువులు సందర్శించి పూలమాలలు వేసి పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. కొత్తా జనార్దనరావు భౌతికాయంను సందర్శించి నివాళులు అర్పించిన వారిలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర స్వాతంత్ర్య సమరయోధుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉన్నం వెంకయ్య, నేలకొండపల్లి గ్రామ మాజీ సర్పంచ్‌లు వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, మామిడి వెంకన్న, స్దానిక ఎంపిటిసి మెంబర్‌లు బొడ్డు బొందయ్య, దోసపాటి కల్పన, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కాంగ్రేస్ పార్టీ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చులకూరి నాగరాజు, భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు పొన్నగాని శ్రీనివాసరావు, కార్యదర్శి తెలగొర్ల చినలింగస్వామి, నేలకొండపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్, స్దానిక పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు, ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు గెల్లా జగన్‌మోహన్‌రావు, మండల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు కొత్తా రమేష్, ఆర్యవైశ్య ప్రముఖులు రాయపూడి నారాయణరావు, కొత్తా వెంకటేశ్వరరావు, కందిమళ్ళ హరిబాబు, రాయపూడి శ్రీనివాసరావు, బోనగిరి రామశేషయ్య, మందడపు మురళీకృష్ణ, కొత్తా సత్యనారాయణ, గెల్లా శ్రీనివాసరావు, అప్పన ధనుంజయరావు, అనుమాల బ్రహ్మం, మేళ్ళచెరువు సర్వేశ్వరరావు, దేవరశెట్టి లక్ష్మణరావు, వందనపు నాగేశ్వరరావు, యెండూరి బ్రహ్మం, మేళ్ళచెరువు నాగేశ్వరరావు తదితరులు సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడు కొత్తా జనార్దనరావు కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉన్నత చదువులు చదివి దేశాభివృద్ధికి పాటుపడాలి

## వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్

*వైరా, జూన్14,ప్రభాతవార్త:*

వైరా మండల కేంద్రంలోని గుట్టబడి ప్రభుత్వ పాఠశాలలో ఐదో తరగతి చదివి గురుకుల పాఠశాలలో సీట్లు సాధించిన 41మంది విద్యార్థులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మాలోతు





రాందాస్‌నాయక్, జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొని విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు గురుకుల పాఠశాలలో ర్యాంకులు సాధించడంలో కృషి చేసిన ప్రధానోపాధ్యాయుడు నాగబత్తిన భాస్కర్‌ను ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు గురుకుల ర్యాంకులు సాధించడం అభినందనీయమం అని అన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం విద్యారంగాన్ని ముందుకు తీసుకు వెళ్లేందుకు ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో మౌళిక వసతులు కల్పిస్తుందని అనాననరు. విద్యార్థులు ఉన్నత విద్యను అదించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి దేశాభివృద్ధికి పాటుపడాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో గురుకుల విద్యాలయాల్లో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తుందని, ప్రతిఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత విద్యావంతులు కావాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మెడల్స్, మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగబత్తిని భాస్కర్, శ్రీనివాసచారి, గృహలక్ష్మి, బూర్లె రవికుమార్, కె.రాంబాబు, దొడ్డా వరప్రసాద్, మాధవరావు, జి.నాగేశ్వరరావు, సైదమ్మ, యుటిఎఫ్ సుధాకర్, పిఆర్‌టియు నర్సింహారావు, జివి.సూర్యప్రకాశరావు, వైరా మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు



శీలం వెంకటనర్సిరెడ్డి, వైరా ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు, దాసరి దానియేలు, పమ్మి అశోక్, వడ్డే నారాయణరావు, మల్లు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## రూ.2.50లక్షల విలువైన నిషేధిత గుట్కాల పట్టివేత



*మధిరరూరల్, జూన్ 14, ప్రభాతవార్త:*

మధిర పట్టణంలో ఓ కిరాణా దుకాణంలో నిల్వ ఉంచిన రూ.2.50లక్షల విలువైన నిషేధిత గుట్కా ప్యాకెట్లను శుక్రవారం మధిర





టౌన్ పోలీసులు పట్టుకున్నారు. తమకు అందిన సమాచారం మేరకు టౌన్ ఎస్ఐ సంధ్య మధిర పట్టణంలోని వేముల తిరుపతిరావుకు చెందిన కిరాణా దుకాణంలో దాడులు చేసి నిషేధిత గుట్కాప్యాకెట్లను పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ సంధ్య మాట్లాడుతూ నిషేధిత గుట్కాప్యాకెట్లను అమ్మినా, నిల్వ ఉంచినా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈమేరకు కిరాణా దుకాణం యజమాని వేముల తిరుపతిరావుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

## మతి స్థిమితం లేని మహిళ మృతి

*తల్లాడ, జూన్ 14, ప్రభాతవార్త*



స్థానిక తల్లాడ ఆర్టిసి బస్టాండ్ ఆవరణలో ఓ మతి స్థిమితం లేని మహిళ అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. లేత బూడిద రంగు, ఆకు పచ్చ రంగు కలిగిన చీర, బ్లాక్ కలర్ జాకెట్ మహిళ ధరించి ఉంది. విషయం తెలిసిన వెంటనే ఎస్సై బస్టాండ్‌కు వెళ్ళి మృతురాలి ఆచూకీ కోసం ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఖమ్మం అన్నం ఫౌండేషన్ సభ్యుల సహకారంతో మృతదేహాన్ని ఖమ్మం మార్చురీ రూమ్‌లో ఉంచారు. ఎస్సై కొండలరావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పిల్లలందరికి డీ వార్మింగ్ మాత్రలు వేయాలి...



*కారేపలి, జూన్ 14, ప్రభాతవార్త :*

పిల్లలందరికీ ది వార్మింగ్ మాత్రలు వేయాలని మానవ శకుంతల మండల వైద్యాధికారి సురేష్ పిలుపునిచ్చారు. ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం సింగరేణి ఎంపీపీ మాలోతు శకుంతల అధ్యక్షతన డీ వార్మింగ్ డే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 2-19సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలందరూ ఒక ఆల్బెండజోల్ మాత్రను వేసుకోవాలని చెప్పారు. పిల్లల శరీరాల్లోకి వివిధ మార్గాల ద్వారా నులిపురుగులు చేరుతాయన్నారు. కలుషిత ప్రాంతాల్లో చెప్పులు లేకుండా నడవడం, కలు8షితమైన నీరు, ఆహారం తీసుకోవడం చేతులు శుభ్రత లేకుండా తినడం, సరిగా ఉడకని మాసం ద్వారా పెంపుడు జంతువులు ద్వారా ఇవి శరీరంలోకి చేరుతాయని నిపుణులు చేస్తున్నారని తెలిపారు. వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిలో ఇవి పొట్టలోకి చేరి పిల్లల్లో పోషకాహారం లోపం, రక్తహీనత, శారీరక, మానసిక ఎదుగుదల సరిగా లేకపోవడం ఉంటుందన్నారు. పిల్లలకు తరచూ తీవ్రమైన కడుపునొప్పి రావడం వంటి సమస్యలకు దారి తీస్తాయన్నారు. ఈ సమస్యల బారి నుంచి పిల్లలను రక్షించేందుకు ప్రభుత్వం ఏటా ఢీ వార్మింగ్ డేను నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనాలు, ర్యాష్ డ్రైవింగ్‌లు

**-ప్రమాదాలకు కారకులు**

**-ఠాణా నుంచి కదలని పోలీసులు**

**-నెంబర్ లేని వాహనాలే అనేకం**

పరకాల-ప్రభాతవార్త:



పరకాల పట్టణంలో నెంబర్‌లేని వాహనాలే అధికం.అందులో 75శాతం వాహనాలను డ్రైవింగ్ చేసేది మైనర్లే.వాళ్లు అతివేగంతో రాష్ డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాలకు కారకులవుతున్నారు.కొన్ని సంఘటనల్లో అదుపు తప్పి పడిపోయి తమ ప్రమాదాలకు తామే కారకులవుతున్నారు. ర్యాష్ డ్రైవింగ్ వల్ల రోడ్డు ప్రక్కన వెళ్తున్న వారిని లేదా నిలబడిన వారి మీద నుంచి నడుపుతూ ఆక్సిడెంట్‌కు బాధ్యులవుతున్నారు.మైనార్టీ తీరని వారికి తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదని నిషేధాజ్ఞలు ఉన్న ఇక్కడ అమలు చేసే వారు లేరు.మైనర్లకు వాహనాలు ఇచ్చినట్లయితే రూ.25వేల జరిమానా, జైలు శిక్ష ఉంటుందని తల్లిదండ్రులకు ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. అయినా పరకాలలో కూరగాయల మార్కెట్‌కు వెళ్లడానికి మైనర్‌లే వాహనాలను నడుపు తున్నారు. అలాగే పాఠశాలలో చదివే పిల్లలను తీసుకువెళ్లడం, తీసుకురావడానికి మైనర్‌లే. అలాగే ఉద్యోగాలకు వెళ్లే వారిని బస్ స్టేషన్ వరకు చేర్చడానికి మైనర్‌లే వాహనాలు నడుపుతున్నారు.ఇంత తతంగరం జరుగుతున్నా పనిచేయని సీసీ కెమెరాలు ముందు ఏసి గదుల్లో ఫిదా తీరుతూ ఉండడం వారి విధి నిర్వహణ. పరకాలలో అనునిత్యం రహదారులన్నీ రద్దీగా ఉంటాయి.ఇక్కడ ట్రాఫిక్ నియంత్రణ ఉండదు. అంత రద్దీలోనూ మైనర్‌లు తమ వాహనాలను అతివేగంతో నడపడం గమనార్హం.అయినా ఇదంతా పోలీసులకు అసలు పట్టదు.ప్రధాన రోడ్డుపై వేళ్లే క్రమంలో పలుపురు మైనర్ బాలురులు తమ ద్విచక్ర వాహనాలను అతి వేగంగా పెద్ద శబ్దాలతో నడుపుతూ బాలికలను భయబ్రాంతులకు గురి చేస్తున్నారు. తల్లిదండ్రులు మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వకూడదని పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్న వారి ఆదేశాలను బేఖాతర్ చేస్తూ ద్విచక్ర వాహనాలను అందించ డమేంటని పలువురు చూపరులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మైనర్లు ద్విచక్ర వాహనం నడపటం చట్టారీత్యా నేరమైన సంబంధిత అధికారులు చూసిచూడనట్టు వ్యవహరించడం వల్లే అతి వేగంగా వాహనాలు నడుపుతూ విద్యార్థినిలను భయాందోళనకు గురి చేస్తు న్నారని, ఇప్పటికైన సంబంధిత అధికారులు అతి వేగంగా వాహనాలు నడుపుతూ విద్యార్థినిలను భయందోళనకు గురి చేస్తున్న మైనర్లపై ప్రత్యేక దృష్టి సారించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని విద్యార్థినిల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.



**ఠాణా ముందే ఆక్సిడెంట్...**

పరకాల పోలీస్ స్టేషన్ ముందే శుక్రవారం ఉదయం ఆక్సిడెంట్ జరిగింది.జయశంకర్ భూపాలపల్లి జిల్లా చెలుపూర్ గ్రామానికి చెందిన హర్షిత్ రావును హన్మకొండలోని ఓ ప్రైవేట్ హాస్టల్లో చేర్పించి తిరిగి తన తల్లితో కలిసి వెళుతున్న క్రమంలో పెన్నుల కోసం పరకాల పోలీస్ స్టేషన్ ఎదుట ఉన్న ఒక బుక్స్ సెంటర్‌లో కొనుగోలు చేసేందుకు రోడ్డు దాటుతున్న క్రమంలో బాలుడిని ద్విచక్ర వాహనం నడుపుతున్న మైనర్ ఢీ కొట్టి పరార య్యాడు.ఆ ద్విచక్ర వాహనానికి నెంబర్ లేకపోవడం గమనార్హం. అక్కడ ఉన్న కొందరు వెంబడించినప్పటికీ ర్యాష్ డ్రైవింగ్‌తో తప్పించుకు పోయాడు.ఈ సంఘటనలో ఆ బాలుడి కాలు చేయి విరిగింది.తలకు తీవ్ర గాయం అయింది.స్థానికులు అతని బంధువులు వెంటనే చికిత్స నిమిత్తం ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

# ఎన్‌ఎంఎంఎస్ స్కాలర్షిప్ పరీక్షలో ప్రభుత్వ విద్యార్థుల ప్రతిభ

నర్సంపేట, ప్రభాతవార్త



స్థానిక నర్సంపేట జిల్లా ప్రజాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు పోడెం కాంతరావు ప్రభుత్వం 2023 డిసెంబర్లో నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ పరీక్షలో 8వ తరగతి విద్యార్థులు ఉత్తీర్ణత పొందిన ఇద్దరు బాలికలు మేరి హెప్సిబా పోలు దాసరి సిరివెన్నెలను మెమొంట పుష్పగుచ్చాలతో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల సమక్షంలో అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ పరీక్షలో గత 2023 డిసెంబర్లో నర్సంపేట మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాల నుండి 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే అన్లైన్ ద్వారా పరీక్షలో అర్హులై ఉత్తీర్ణత భాగంలో మా బాలికల పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థినీలు ఉత్తీర్ణత పొందినందుకు అభినందిస్తు సహకరించిన ఉపాధ్యాయులను ప్రోత్సహించారు. ఇలాంటి ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు ప్రభుత్వం ప్రతి నెల 1000 రూపాయల చొప్పున సంవత్సరానికి 12వేల చొప్పున ఇంటర్మీడియట్ చదువుల వరకు స్కాలర్షిప్ రూపంలో ఎస్‌బీఐ బ్యాంకు ద్వారా విద్యార్థుల అకౌంట్లోకి నేరుగా ప్రభుత్వం పంపించడం జరుగుతుందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు పోడెం కాంతరావు, వి.అరుణకుమారి, రాజేషన, శౌరి అసంతీన, రాణి, సురేష్‌కుమార్, రాజమౌళి, రాధిక, రమేష్, స్వరూప, సుజాత, రవి, రవీందర్, రవీందర్‌రెడ్డి, భాస్కర్, పీడీ స్వామి, సుమన్, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కన్నయ్యలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు**

ఐనవోలు,జూన్14,ప్రభాతవార్త

కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు అన్నారు.శుక్రవారం మండలంలోని కక్కిరాలపల్లి గ్రామంలో గల జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన ప్రొ,జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్దులకు పుస్తకాలు,దుస్తువుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు హాజరై దుస్తువులు, పుస్తకాలు విద్యార్దులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాల్లో మాత్రమే అర్హత,అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారన్న విషయాన్ని ప్రజలకు నచ్చజెప్పి పిల్లలను ప్రభుత్వ బడిబాట పట్టించే బాధ్యతను ఉపాధ్యాయులతో పాటు స్తానిక ప్రజాప్రతినిధులు కూడా తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం కృష్ణమూర్తి,సెర్ప్ ఏపిఎం చీకటి రాజ్‌కుమార్,ఐనవోలు క్లస్టర్ కో ఆర్డినేటర్ టి.ప్రశాంత్,పంచాయితీ కార్యదర్శి నిర్మల్‌కుమార్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గుండెపు సుభద్రా,స్వర్ణలత,మాజీ సర్పంచ్ కంజర్ల రమేష్,మండల పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేందర్‌గౌడ్,మాజీ ఉప సర్పంచ్ బొల్లం ప్రకాష్,గ్రామ పార్టీ అధ్యక్షులు పైండ్ల సంపత్,మాజీ ఎంపీటీసీ బొల్లెపెల్లి మధుగౌడ్,సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వర్షం కోసం రైతన్నల ఎదురు చూపులు..

పరకాల-ప్రభాతవార్త:



ఈ నెల 8న మృగశిర కార్తె ప్రారంభం అయి 8రోజులు అయిన పరకాల డివిజన్ పరిధిలో వర్షం కురియక వాన రాక రావాలా వద్దా అన్నట్టు దోబుచులాడుతుంది.ఇప్పటికే రైతాంగం తమ పొలాలను దున్ని విత్తనాలు వేసేందుకు సిద్ధం చేసుకోగా ఇప్పటి వరకు ఏ ఒక్క భారీ వర్షం కురియని కారణంగా రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.జూన్ మొదటి వారంలో కురియాల్సిన వర్షాలు 2వ వారం దాటిన ఇప్పటికీ కురియక పోవడం పట్ల రైతుల్లో ఆందోళన కలిగిస్తుంది.వర్షాకాలం ఆరంభంలో ఉరుములు మెరుపులతో వర్షం దంచి కొట్టాల్సింది పోయి అందుకు విరుద్దంగా మబ్బులు కమ్ముకోవటం అనంతరం ఎండ రావటం సాధారణంగా మారింది. తమ తమ పొలాలను దున్ని విత్తనాలు వేసేందుకు రైతన్నలు సిద్దంగా ఉన్నప్పటికీ ప్రకృతి సహకరించపోవటంతో రైతన్న ముఖాలలో నిరాశ కనిపిస్తుంది.వాతావరణ శాఖ గత 3 రోజులుగా వర్షాలు కురుస్తాయని ప్రకటించినప్పటికీ ఇప్పటి వరకు ఏ ఒక్క వర్షం కురియలేదు.

# ఈజీఎస్ బిల్లుల చెల్లింపులో జరిగిన అక్రమాలపై డిఆర్‌డిఓ దర్యాప్తు...

చిట్యాల, ప్రభాతవార్త



మండలంలోని నవాబుపేట గ్రామంలో గతంలో జరిగిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పలు అవినీతి అక్రమాలు జరిగాయని గ్రామస్తులు ఇటీవల ఎంపీడివో జయశ్రీ కి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ గ్రామంలో జరిగిన బిల్లుల చెల్లింపు అక్రమాలపై విచారణ జరిపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం డిఆర్‌డిఓ నరేష్ గ్రామానికి చేరుకొని బిల్లుల చెల్లింపులో జరిగిన అవినీతి అక్రమాలపై గ్రామపంచాయితీ కార్యాలయంలో విచారణ చేపట్టారు. ఫిర్యాదుదారుల నుండి వాంగ్మూలాన్ని సేకిరించారు. ఉపాధి హామీ పథకం పనులకు వెళ్లకుండా కొంతమంది భూస్వాములకు, ఐటీ ఉద్యోగులకు, పట్టణాల్లో ఉండే ఉద్యోగులకు ఉపాధి హామీ పథకంలో డబ్బులు చెల్లించారని కొంత మంది గ్రామస్తులు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే, గ్రామస్తుల ఫిర్యాదు బిల్లులు చెల్లింపులో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ జరి డిఆర్‌డిఓ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడివో జయశ్రీ, ఏపివో అలీమ్, గ్రామస్తులు ఉన్నారు.

# మృతుడి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పరామర్శ

దుగ్గొండి, ప్రభాతవార్త

మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన బండారి లక్ష్మణ్ గుండెపోటుతో శుక్రవారం మృతిచెందారు. ప్రార్థివ దేహానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పూలమాల వేసి నివాళ్లర్పించారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఎలా మృతి చెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

# మధిరలో ప్రైవేట్ విద్యాసంస్థల ఇష్టారాజ్యం

## -అటకెక్కిన ఫీజుల నియంత్రణ- ఇష్టానుసారంగా ఫీజుల వసూళ్లు
## -రక్షణ లేని భవనాల్లో బడులు-అనుమతులు లేకుండా నిర్వహణ
## -పాఠశాలల్లో కానరాని పట్టికలు-యథేచ్ఛగా స్కూళ్లలో పుస్తకాలు, దుస్తుల విక్రయం

### జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలు బేఖాతర్

*(మధిరరూరల్-ప్రభాతవార్త):*

మధిర పట్టణంలోని కొన్ని ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల నియంత్రణ అటకెక్కింది. గవర్నింగ్ బాడీ ద్వారా ఫీజులు నిర్ణయించి నోటీసు బోర్డులో ఉంచి ఆఫీజును మాత్రమే వసూలు చేయాల్సి ఉంటుంది. జిల్లాలో ఈ పద్ధతి ఎక్కడా మచ్చుకు కూడా అమలుకావడం లేదు. జిల్లా విద్యాశాఖ అధికారులు ఈ అంశంపై దృష్టిసారించడం లేదు. పాఠశాలల్లో పుస్తకాలు, ఏకరూప దుస్తులు వంటివి అధిక ధరలకు విక్రయించకూడదని, అమ్మకాలు చేకూడదని ఇప్పటికే జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలు జారీ చేసిప్పటికీ వాటిని బేఖాతర్ చేస్తూ ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు, పుస్తకాలు, దుస్తుల విక్రయిస్తున్నారు. తల్లిదండ్రులను తమ వద్దనే కొనాలని ఒత్తిడి చేస్తున్నారు.

**జిల్లా అధికారి ఆదేశాలు బేఖాతర్...**

జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ ఇప్పటికే పుస్తకాలు, యూనిఫాంలు, ఇతర వస్తువులను విక్రయించవద్దని ఆదేశాలు జారీ చేసినా ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాల్లో ఎటువంటి చలనం లేదు. ఆయన ఆదేశాలను బేఖాతర్ చేస్తూ అధిక ధరలకు పుస్తకాలు, యూనిఫాం విక్రయిస్తున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి అధిక ధరలకు పుస్తకాలు, యూనిఫాం దుస్తులు విక్రయిస్తున్న స్కూళ్ల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.




**మాదే రాజ్యం.. ఎవరేం చేస్తారు...**

ప్రతి ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం గుర్తింపు పొందే సమయంలో ఒక ట్రస్టును ఏర్పాటుచేసుకొని తద్వారా గుర్తింపు పొందాలి. ఒక గవర్నింగ్ బాడీని ఏర్పాటుచేసి అందులో ఒక ఉపాధ్యాయుడిని, ప్రధానోపాధ్యాయుడిని, పాఠశాల కరస్పాండెంట్, చైర్మన్, ఇద్దరు పేరెంట్స్‌ను నియమించాలి. గవర్నింగ్ బాడీ ద్వారా ఫీజులు ఎంత వసూలు చేయాలో నిర్ణయించి ఆఫీజుల వివరాలను అందరికి కన్పించేలా పట్టికపైన ఉంచాలి. జిల్లాలోని ఒక్క పాఠశాల కూడా పట్టికపైన ఫీజు వివరాలను ప్రదర్శించడం లేదు. గవర్నింగ్ బాడీలో పాఠశాల యాజమాన్యానికి అనుకూలమైన వారిని సభ్యులుగా చేర్చి గవర్నింగ్ బాడీ తతంగాన్ని మమ అన్పిస్తున్నాయి. యాజమాన్యాన్ని, ఫీజులను నియంత్రించే వారు, ప్రశ్నించేవారు లేక వారి ఇష్టానుసారం ఫీజులను వసూలు చేస్తున్నారు. స్కూల్ ఫ్రీ స్థాయి విద్య ఫీజులపై ఎటువంటి నియంత్రణ లేకపోవడంతో ప్రైవేట్ యాజమాన్యాలు ఇష్టానుసారంగా వసూలు చేస్తున్నాయి. జిల్లాలోని అన్ని మండలాల్లో ఫీజుల వసూళ్లపై ప్రైవేట్ స్కూళ్లపైన 30నుంచి 40ఫిర్యాదులు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వస్తున్నాయంటే పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. దాదాపు అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు, యూనిఫాం దుస్తులు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఎల్‌కేజీ విద్యార్థులకు రూ.5వేల నుంచి మొదలుకొని పై తరగతుల విద్యార్థులకు రూ.పదివేల వరకు కేవలం పుస్తకాలకే వసూలు చేస్తున్నారు. ఇదేంటని ప్రశ్నిస్తే కచ్చితంగా పుస్తకాలు మా పాఠశాలలోనే కొనాలని, తమది ప్రత్యేకమైన పాఠశాలలతో కూడిన సిలబస్ ఉంటుందని చెబుతున్నారు. విద్యార్థికి పాఠ్యాంశాలు అర్థం కాకపోతే తమది బాధ్యత కాదని తల్లిదండ్రులతో సిబ్బంది వాగ్వివాదానికి దిగుతున్నారు. కచ్చితంగా తమ వద్దనే పుస్తకాలు కొనాలని హుకుం జారీ చేస్తున్నారు. చేసేదేమీ లేక తల్లిదండ్రులు అధిక ధరలు చెల్లించి పుస్తకాలు, యూనిఫాం దుస్తులు కొనుగోలు చేయాల్సిన దుస్థితిఇ ఏర్పడిందని వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# అంగన్వాడీ కేంద్రాలను పటిష్టంగా నిర్వహించండి...

**సమయపాలనలు ఖచ్చితంగా పాటించాలి...**
**పౌష్టికాహారం పంపిణీలో జాగ్రత్తలు తీసుకోవాలి....**
**ఫ్రీస్కూల్ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలి....**
**కామేపల్లి ప్రాజెక్ట్ ఆఫీసర్ నారపరాజు దయామణి**



*కామేపల్లి, జూన్ 14 ప్రభాతవార్త:*

అంగన్వాడీ కేంద్రాలను పటిష్టంగా నిర్వహించాలని ఐసిడిఎస్ కామేపల్లి ప్రాజెక్ట్ ఆఫీసర్ నారపరాజు దయామణి కోరారు. కామేపల్లి, సింగరేణి, ఏన్కూరు మండలాల అంగన్వాడీ టీచర్లతో కామేపల్లి మండలం పండితాపురం వెంకటేశ్వర ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం ప్రాజెక్టు స్థాయిలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీడీపీవో నారపరాజు దయామణి పాల్గొని ప్రసంగించారు. ప్రతిరోజు ఉదయం 8:30గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు అంగన్వాడీ కేంద్రాలను నిర్వహించాలని కోరారు. సర్వేలో ఉన్న 3 నుండి 6సంవత్సరాల పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రంలో నమోదు చేసి ప్రతిరోజు వారు 100శాతం హాజరయ్యే విధంగా చూడాలని, గృహ సందర్శనల ద్వారా తల్లిదండ్రులకి పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యతను తెలియజేసి వారు ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రానికి హాజరయ్యేలా చూడాలన్నారు. నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా ఫ్రీస్కూల్ కొత్త కరికులంలో రూపొందించిన అంశాల వారీగా టైంటేబుల్ ప్రకారం పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. అదే విధంగా ప్రతిరోజు ఎన్‌హెచ్‌టీఎస్, పోషణ ట్రాకర్ 2యాప్‌లలో అంగన్వాడీ టీచర్‌లు, హెల్పర్‌లు హాజరు, అలాగే పిల్లల హాజరు తల్లుల హాజరు రెగ్యులర్‌గా యాప్‌లో అప్‌డేట్ చేయాలని, అలాగే పోషణ ట్రాకర్‌లో ఫోటో క్యాప్చర్ తప్పనిసరని, స్నాక్, ఫుడ్ అటెండెన్స్, హెచ్‌సిఎం అటెండెన్స్‌లు అప్‌డేట్ చేయాలని సూచించారు. 2యాప్‌లలో ప్రతినెల 7వ తేది లోపు పిల్లలందరినీ ఖచ్చితమైన బరువులు, ఎత్తులు, జబ్బచుట్టూ కొలతలు చూసి యాప్‌లలో అప్‌డేట్ చేయాలని కోరారు. ఎన్‌హెచ్‌టీఎస్ యాప్‌లో బరువులను తప్పనిసరిగా ఫోటోతో అప్‌డేట్ చేయాలి, అంగన్వాడీ సెంటర్ పరిధిలోని అన్ని కుటుంబాలను సర్వే చేసి ఎన్‌హెచ్‌టీఎస్ యాప్‌లో అప్‌డేట్ చేయాలి, ప్రతి లబ్దిదారులు కూడా ఆ యాప్‌లో అప్‌డేట్ చేయాలి, సర్వేలో ఏమైనా ప్రాబమ్స్ వస్తే అవి సూపర్‌వైజర్స్ కి సమాచారం తెలియజేయాలని కోరారు. ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్యలక్ష్మీ భోజనం మెనూ ప్రకారం వంట చేయాలి, గర్భిణీ, బాలింతలు ఆరోగ్యలక్ష్మీ భోజనానికి 100శాతం హాజరయ్యేలా చూడాలని, అంగన్వాడీ కేంద్రంలో రైస్, దాల్, అయిల్, మిల్స్, మిగతా మురుకులు, బాలామృతం, బాలమృతం ప్లస్ స్టోరేజ్ జాగ్రత్తగా చేయాలని, కేంద్రంలో వంటకు ఫీడింగ్ ఏదైనా గ్యాప్స్ వస్తే ముందుగానే సూపర్‌వైజర్స్‌కు తెలియజేయాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రాజెక్టు పరిధిలోని ఆయా మండలాల సూపర్‌వైజర్లు వి.లలితమ్మ, ఎం.పార్వతి, బి.వెంకటమ్మ, రాధ, రవ నాదేవి, వెంకటమ్మ, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌ఎంఎంఎస్‌లో సీట్లు సాధించిన విద్యార్థులకు అభినందన

*మధిరరూరల్, జూన్ 14, ప్రభాతవార్త:*



ఎన్‌ఎంఎంఎస్‌లో సీట్లు సాధించిన మండల పరిధిలోని దెందుకూరు జడ్పీఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులను ఎంఈవో వై.ప్రభాకర్, ప్రధానోపాధ్యాయుడు మువ్వా వెంకటేశ్వరరావు అభినందించారు. శుక్రవారం స్థానిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో జాతీయస్థాయిలో మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన షేక్.సనా, ఎస్.మనోశ్రీ స్టాలిన్, పి.ప్రవల్లిక, డి.తారాచంద్రిక, ఎస్.రేణుక, ఎస్.శైలజలను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ బడిలో చదువుతూ జాతీయస్థాయిలో నిర్వహించిన పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి స్కాలర్‌షిప్‌కు ఎంపిక కావడం అభినందనీయంగా పేర్కొన్నారు. ఉపాధ్యాయుల అంకితభావం, కార్యదీక్షిత, ఉత్తమ బోధన ఈ విజయానికి కారణమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు హైద్రాబాద్‌లో న్యాయవాదులకు తరగతులు

*ఖమ్మం లీగల్,జూన్ 14, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా ఐలు కమిటి వారిచే రాష్ట్ర స్థాయిలో న్యాయవాదులకు వృత్తినైపుణ్య తరగతులు శుక్రవారం రంగారెడ్డి జిల్లా కోర్టు ఆవరణలో ఏర్పాటు చేశారు. ఈ తరగతులకు తెలంగాణ రాష్ట్రం మొత్తం నుండి పెద్ద మొత్తంలో న్యాయవాదులు తమ పేర్లు నమోదు చేసుకున్నారు. ఈ తరగతులలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టాలపై ప్రత్యేక తరగతులు ఐలు ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి బార్ కౌన్సిల్ సభ్యుడు కొల్లి సత్యనారాయణ పర్యవేక్షిస్తున్నారు. ఈ తరగతులకు ఖమ్మంజిల్లా న్యాయవాదుల వెంట ఐలు కేంద్ర కమిటి మెంబర్ ఎడునూతల శ్రీనివాసరావు, తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి మందడపు శ్రీనివాసరావు, మీసాల వెంకటేశ్వర్లు, ఖమ్మం జిల్లా కమిటి అధ్యక్షులు నల్లమల నవీన్, చైతన్య, కార్యదర్శి చింతనిప్పు వెంకట్, జిల్లా నాయకులు జక్కంపూడి నాగేశ్వరరావు, తన్నీరు పాపయ్య, రామలక్ష్మి, శ్రీలక్ష్మి తదితరులు హాజరుకానున్నారు.

## ఎన్‌ఎంఎంఎస్‌కు ఎంపికైన అదర్శ పాఠశాల విద్యార్థులు

*నిడమనూరు, జూన్ 14, ప్రభాతవార్త:*

ఎన్‌ఎంఎంఎస్ (నేషనల్ మీన్స్‌కమ్ మెరిట్ స్కాలర్‌షిప్)కు నిడమనూరు మండల కేంద్రానికి చెందిన అదర్శ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రంజిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ అర్థికంగా వెనుకబడిన, ప్రతిభావంతులైన విద్యార్థులను అర్థికంగా అదుకొని, డ్రాపవుట్ల సంఖ్యను తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం నేషనల్ మీన్స్‌కమ్ మెరిటీ స్కాలర్‌షిప్ (ఎన్‌ఎంఎంఎస్) పథకాన్ని అమలు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్మీడియెట్ వరకు చదివే పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం ఈ స్కాలర్‌షిప్‌ను అందిస్తుందన్నారు. దేశ వ్యాప్తంగా ప్రతి ఏటా లక్ష మందికి కేంద్ర ప్రభుత్వం ఈ ఉపకార వేతనాలను ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా గత డిసెంబర్ 10వ తేదిన నిర్వహించిన ఎన్‌ఎంఎంఎస్ పరీక్షలో నిడమనూరు మండల కేంద్రంలోని అదర్శ పాఠశాలలో 2023-24 సంవత్సరానికి గాను 8వ తరగతి పూర్తి చేసుకున్న కోడి వెంకట్, కొంగరి చిన్మయి ఎంపికయ్యారు. వీరికి 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు ప్రతి సంవత్సరం రూ. 12 వేల చొప్పున అందిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రంజిత తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

# క్షయవ్యాధి నివారణపై అవగాహన కలిగి ఉండాలి

-తొర్రూరు ఉప వైద్యాధికారి మురళీధర్

మరిపెడ,జూన్14,ప్రభాతవార్త



ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో విధులు నిర్వహించే ప్రతి సిబ్బందికి క్షయ వ్యాధి నివారణపై అవగాహన కలిగి ఉండాలని తొర్రూరు ఉప వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ అన్నారు. శుక్రవారం మరిపెడ ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్ రవి ఆధ్వర్యంలో వయోజన బిసిజి వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18సంవత్సరాలు పైబడిన వారికి క్షయవ్యాధిని అంతం చేయడం కొరకు మూడు నెలల పాటు వ్యాక్సిన్ వేసే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ టీకా కొరకు ప్రతి ఆశ, ఆరోగ్య సిబ్బంది ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో ఉన్న ఇంటింటికి వెళ్లి సర్వే చేయాలని కోరారు. ఈ వయోజన బిసిజి వ్యాక్సిన్ తీసుకరావడానికి అర్హత ప్రమాణాలు ముఖ్యంగా 60ఏళ్ల పైబడిన వృద్ధులు, 18సంవత్సరాల కంటే తక్కువ ఉన్నవారు స్వీయ నివేదిత షుగర్ వ్యాధిగ్రస్తులు, స్వీయ నివేదిక ప్రస్తుతం గతంలో ప్రొగత్రాగుట, జనవరి 2021నుండి క్రియాశీల టిబి వ్యాధి గ్రస్తులతో సన్నిహిత సంబంధం, గత 5సంవత్సరాలలో టిబి వ్యాధి సోకిన వారికి ఈ టీకా ఇవ్వకూడదన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డెమో ప్రసాద్, డిప్యూటి పారామెడికల్ ఆఫీసర్ వనాకర్‌రెడ్డి, కమ్యూనిటి మెడికల్ ఆఫీసర్ శాంతకుమారి, సూపర్‌వైజర్ సుదర్శన్, వెంకటేశ్వర్లు, శోభారాణి, పల్లెదవాఖాన వైద్యులు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతురుణ మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలి

కురవి,జూన్14,ప్రభాతవార్త




రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతుల పంట రుణమాఫీ చేసి వెంటనే కొత్త రుణాలు మంజూరి చేయాలని తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నల్లపు సుధాకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలకేంద్రంలోని యూనియన్ బ్యాంకు ఎదుట రైతులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున రైతులకు ఉన్న పాత రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలను మంజూరు చేయాలన్నారు. రైతు పంట పండించాలంటే పెట్టుబడులు అధికంగా పెట్టాల్సి వస్తుందని దీంతో రైతు అప్పులపాలు అవుతున్నాడన్నారు. పెట్టుబడులు లేక రైతు ఆత్మహత్యలు పెరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వెంకన్న, కృష్ణయ్య, వీరభద్రం, సత్యం, వెంకన్న, బిచ్చనాయక్, చిలుకమ్మ, సునిత, శంకర్, సాల్కి, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్‌బుక్‌ల పంపిణీ

కురవి,జూన్14,ప్రభాతవార్త



మండలంలోని పెద్దతండా, బంచరాయితండా, బంగారిగూడెం, చౌల్లతండాలలో ఉన్న ప్రాథమిక పాఠశాలల్లో శుక్రవారం పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు నోట్‌బుక్‌లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న నిరుపేద విద్యార్థులకు భవిష్యత్తులో కూడా తనవంతు సహాయం చేస్తానన్నారు. విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, గ్రామానికి పేరు తీసుకరావాలని కోరారు. విజయ్‌నాయక్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, లత, శ్రీదేవి, కేవై లత, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కురవి,జూన్14,ప్రభాతవార్త

మండలంలోని అయ్యగారిపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరామత్తుల కారణంగా నేడు ఉదయం 7.30గంటల నుండి 12.30గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందని ఎఈ శారద శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సబ్‌స్టేషన్ పరిధిలోని అయ్యగారిపల్లి, మోద్గులగూడెం, నల్లెల, తిరుమలాపురం, కురవితో పాటు చుట్టుప్రక్కల తండాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

-ప్రపంచ రక్తదాన దినోత్సవం

-24వ సారి రక్తదానం చేసిన నహీమ్

మహబూబాబాద్, జూన్14, ప్రభాతవార్త



ఉరుకులు పరుగుల జీవితాల్లో పక్క మనిషినే పట్టించుకోని ఈ రోజుల్లో ఒ వ్యక్తి తనకు సంబంధం లేకున్నా 24సార్లు రక్తదానం చేసి తన మానవీయతను చాటుకున్నాడు. వివరాల్లోకి వెళితే.. మహబూబాబాద్ ఎల్ఐసి కార్యాలయంలో ఏజెంట్‌గా పనిచేస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేసేవారు. ఈక్రమంలోనే వరంగల్‌కు చెందిన రత్నప్రణయ్ స్థాపించిన సేవా స్వచ్ఛంద సంస్థ ద్వారా ఇప్పటి వరకు 24సార్లు(ఎ పాజిటివ్) రక్తదానం చేస్తూ ఎంతో మంది ప్రాణాలను కాపాడారు. ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఒ మహిళకు రక్తం అత్యవసరం కావడంతో విషయం తెలుసుకున్న నహీమ్ స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రక్తదానం చేశారు. అదేవిధంగా బ్లడ్ మోటివేటర్‌గా అనేక సామాజిక మాధ్యమాల ద్వారా ఎంతోమంది యువతియువకులకు అవగాహన కల్పిస్తున్నారు. ఇతను వృత్తిరిత్యా ఎల్ఐసి ఏజెంట్‌గా పనిచేస్తునే సేవాభావంతో పలువురికి సేవలు అందిస్తూ చురుకుదనంతో పనిచేసేవాడని సిబ్బంది, తోటి ఏజెంట్‌లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులతో పాటు మహబూబాబాద్ ఎల్ఐసి కార్యాలయ సిబ్బంది నహీమ్‌ను అభినందించారు. అతను మా కార్యాలయంలో పనిచేయడం మాకు ఎంతో గర్వకారణంగా ఉందని ఎల్ఐసి ఏజెంట్లు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ అతను నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని భగవంతున్ని కోరుకుంటున్నామని తెలిపారు. నహీమ్‌లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని పలువురు రక్తదానం చేయాలి. ఈ సందర్భంగా మున్సిపాలిటికి చెందిన ప్రముఖులు, ప్రజలు, మేధావులు అభినందనలు తెలిపారు.

## విత్తన షాపుల్లో విస్తృత తనిఖీలు

బయ్యారం,జూన్14,ప్రభాతవార్త



మండలంలోని రామచంద్రాపురం, కొత్తపేట, బయ్యారంలో జిల్లా వ్యవసాయ అధికారి బి.అభిమన్యుడు, మండల వ్యవసాయ అధికారి బి.రాంజీలు శుక్రవారం పలు సీడ్స్ షాపుల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. రామచంద్రాపురంలోని సనా ట్రేడర్స్, శ్రీరామ ఫర్టిలైజర్స్ సీడ్స్, సాయిబాబా ట్రేడర్స్, గంధంపల్లి, బయ్యారంలో లక్ష్మి ఫర్టిలైజర్ అండ్ పెస్టిసీడ్స్‌లో రిజిస్టర్‌లను, ఇన్వాయిస్ బిల్లులను, సీడ్ గోదాములను, ప్రిన్సిపల్ సర్టిఫికెట్స్‌ను, జియో టి, ఈ పాస్ మెషిన్‌లను పరిశీలించారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ తనిఖీల్లో బయ్యారం క్లస్టర్ ఏఈవో అఖిల్‌కుమార్, కొత్తపేట క్లస్టర్ ఏఈవో పూజిత పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## ఐఎఫ్‌టియు నూతన కమిటి ఎన్నిక

గుండాల, జూన్ 14 ప్రభాతవార్త :



ఐఎఫ్‌టియు నూతన కమిటీని ఎన్నుకున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్‌షావలి తెలిపారు. గుండాల మండల అధ్యక్షులుగా గడ్డం రమేశ్, కార్యదర్శిగా కొమరం శాంతయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఐఎఫ్‌టియు 2వ మండల మహాసభలో 23 మందితో కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా మొక్క నరి, సహాయ కార్యదర్శిగా కల్తి ఆదినారాయణ, కోశాధికారిగా ఎస్‌కె పాషలు ఎన్నికైనట్లు ఆలేఖలో పేర్కొన్నారు.

## నీట్ అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలి




మహబూబాబాద్,జూన్14,ప్రభాతవార్త

ఇటీవల జరిగిన నీట్ అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నాయకులు గుగులోతు సూర్యప్రకాష్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లాకేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నీట్ పరీక్షలు నిర్వహించిన ఎన్‌టిఎను వెంటనే రద్దు చేయాలన్నారు. ఈ ఘటనపై తక్షణమే పారదర్శకంగా నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలన్నారు. ఎన్‌టిఏ ద్వారా విద్య వికేంద్రీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని ఎస్‌ఎఫ్‌ఐ పిలుపునిస్తుందన్నారు. సమగ్ర విచారణ చేసి రీ ఎగ్జామ్ నిర్వహించాలన్నారు. సంఘం నాయకులు జ్యోతిబసు, సింహాద్రి, వీరేందర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## స్థాయికి మించి వైద్యం చేయరాదు

మరిపెడ,జూన్14,ప్రభాతవార్త

ఆర్ఎంపి, పిఎంపి వైద్యులు తమస్థాయికి మించి రోగులకు వైద్యం చేస్తే సహించేది లేదని తొర్రూరు ఉప వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ ప్రైవేట్ వైద్యులను హెచ్చరించారు. శుక్రవారం మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని పలు ప్రైవేట్ దవాఖాలను క్షున్నంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రిజిస్ట్రేషన్ లేని దవాఖానాలను నడుపరాదన్నారు. అనుమతి లేని ఆసుపత్రుల యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రాథమిక చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేసి అర్హత లేకున్నా తమ పేర్ల ముందు డాక్టర్ అని వ్రాయడం క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం–2010ప్రకారం నేరమని అందుకు వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. రోగులను ప్రలోభాలకు గురిచేస్తూ ఇంకొక పెద్దడాక్టర్ అంటూ వారిని పంపిస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప మాస్‌మీడియా అధికారి ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ మహేందర్‌రెడ్డి, వనాకర్‌రెడ్డి, కృష్ణ, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక అక్షరభ్యాసం

మహబూబాబాద్,జూన్14,ప్రభాతవార్త

మండలంలోని జమాండ్లపల్లి ప్రాథమిక పాఠశాలలో స్ఫూర్తి ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో సామూహిక అక్షరభ్యాసం నిర్వహించినట్లు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోతు కిషన్‌నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా పలకలను పంపిణీ చేశారు. క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అదిరోహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ స్ఫూర్తి ఎడ్యుకేషన్ అధ్యక్షుడు ఆర్.శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్‌ను ఢీ కొన్న లారీ: ఇద్దరు మృతి



*అశ్వారావుపేట రూరల్, జూన్ 14 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని నారంవారిగూడెం వద్ద శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కూలీలతో



వెళ్తున్న మామిడిమొక్కలతో వెళ్తున్న ట్రాక్టర్‌ను అదుపుతప్పి లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కూలీలు చెల్లాచెదురు కాగా గుమ్మడవల్లికి చెందిన వెంకటలక్ష్మి(27) అక్కడికక్కడే మరణించగా దుర్గయ్య చికిత్స పొందుతూ మరణించాడు. పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## నేడు పామాయిల్ రైతు సంఘ రాష్ట్ర సదస్సు

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*
నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో నేడు అనగా శనివారం తెలంగాణ పామాయిల్ రైతు సంఘ రాష్ట్ర సదస్సు నిర్వహించడం జరుగుతుంనది సంఘ రాష్ట్ర కన్వీనర్ కొక్కెరపాటి పుల్లయ్య పేర్కొన్నారు. అశ్వారావుపేటలోని లహరీ గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో జరిగే ఈ సదస్సుకు కేంద్ర కమిటి సభ్యులు జూలకంటి రంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి టి సాగర్ హాజరౌతారని పామాయిల్ సాగు, యాజమాన్య పద్దతులపై అవగాహన, మద్దతు ధరపై తీర్మానం ఉంటుందని తెలిపారు. కావున సాగు దారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## ఆయిల్‌ఫామ్ అడ్వైజరీ కమిటి సభ్యునిగా ఆలపాటి

*దమ్మపేట,ఏజెన్సీ,జూన్,14,ప్రభాతవార్త*
;తెలంగాణ ఆయిల్ ఫామ్ అడ్వైజరీ కమిటి సభ్యునిగా దమ్మపేట మండలం అల్లిపల్లి గ్రామనికి చెందిన ఆలపాటి రాంచంద్రప్రసాద్‌ను నియమిస్తూ ఉధ్యానవనశాఖా డైరెక్టర్ అశోక్‌రెడ్డి ద్వారా శక్రవారం ఉత్తర్వూలు అందాయి.ప్రస్తుతం రాంచంద్రప్రసాద్ తెలంగాణ ఆయిల్‌ఫాం ఫార్మర్ వెల్ఫేర్ సొసైటి అధ్యక్షులుగా కొనసాగుతున్నారు.ఈసందర్భంగా



ఆయన మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్ అడ్వైజరీ కమిటి సభ్యునిగా తనను నియమించటం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,వ్యవసాయాశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు రాంచంద్రప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.ఆయిల్‌ఫామ్ అడ్వైజరీ కమిటి సభ్యునిగా పామాయిల్ రైతుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

## కాంగ్రెస్ నాయకుల అభినందనలు...



ఆయిల్‌ఫామ్ అడ్వైజరీ కమిటి సభ్యునిగా ఆలపాటి రామచంద్రప్రసాద్‌ను నియమించటం పట్ల దమ్మపేట మండల కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరావుకు అభినందనలు తెలిపారు. ఆలపాటి తెలంగాణ అడ్వైజరీ నియమకం పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తంచేశారు. మండల పరిధిలోని నాచారం గ్రామంలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ తమ్మల తెలంగాణలో పామాయిల్ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని అలగే అప్పారావు పేటలో పామాయిల్ ఫ్యాక్టీరి నిర్మాణానికి తమ్మల కృషి అభినందనియమన్నారు. ఆయిల్‌ఫామ్ అడ్వైజరీ కమిటి సభ్యునిగా ఆలపాటి నియమకం ఈ ప్రాంత రైతులకు మేలు జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ ఎల్లిన రాఘవరవు,ఎంపిపి సోయం ప్రసాద్,కె.వి.సత్యనారాయణ,కొయ్యల అచ్యుతరావు,ఎల్లిన మురళి, కక్కిరాల రమేష్, దొడ్డ ప్రసాద్,కాసాని నాగప్రసాద్.యర్ర వసంతం పాల్గోన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించిన ఎమ్మెల్యే



*దమ్మపేట, జూన్ 14 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రతీ రోజు ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి పలు సమస్యలతో వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేశారు. సత్వరమే సంబంధిత అధికారులతో మాట్లాడి ఆదేశాలు జారీ చేశారు. వీటితో పాటు పలు అనారోగ్య సమస్యలు, పిల్లల చదువుల నిమిత్తం వచ్చిన వారందరి సమస్యలు ఓపికగా విని పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు.

## పేట కాంప్లెక్స్‌లో సామూహిక అక్షరాభ్యాసం



*అశ్వారావుపేట టౌన్, జూన్ 14 ప్రభాతవార్త:*
బడిబాట కార్యక్రమంలో భాగంగా అశ్వారావుపేట కాంప్లెక్స్ పరిధిలోని పలు పాఠశాలల్లో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం పి హరిత పాల్గొని అంగన్‌వాడీలో 1వ తరగతిలో నూతనంగా చేరిన విద్యార్థులకు అక్షరాభ్యాసం చేసి వారికి ఉచితంగా పలక, బలపాలను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధన జరుగుతుందని విద్యావంతులుగా ఉన్న ఉపాధ్యాయులు విద్యార్థులతో మమేకమై ఆటపాటలతో బోధన చేస్తారని అన్నారు. ట్రిపుల్ ఐటి వంటి ఉన్నత విద్యా కోర్సుల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకే తొలి ప్రాధాన్యత కల్పిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లిఖార్జునరావు, ప్రభాకరాచార్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మసేవాసదనంలో అన్నదాన కార్యక్రమం



*అశ్వారావుపేట రూరల్, జూన్ 14 ప్రభాతవార్త:*
మండల మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో స్థానిక అమ్మసేవా సదనం అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎపి ఉప ముఖ్యమంత్రిగా పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ప్రమాణ సీ ్వకారం చేసిన నేపథ్యంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో యుఎస్ ప్రకాషరావు, తాడేపల్లి రవి, డేగల రామచంద్రరావు, చిన్నంశెట్టి సత్యనారాయణ, దుర్గారావు, కట్టా శ్రీను, సుబ్బు, నాగబాబు నాయుడు, గోపాలకృష్ణ, నరేష్, అప్పారావు, బండి సురేష్, కొల్లు రమేష్, ఫణీంద్ర, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




### అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## చలమప్పగూడెం బడిబాట కార్యక్రమం





*దమ్మపేట, జూన్ 14 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని చలమప్పగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొని సామూహిక అక్షరాభ్యాసంలో భాగంగా బాలబాలికల చేత ఓనమాలు దిద్దించారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫామ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని పాఠశాలల మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక దృష్టిసారించడం జరిగిందని, బడిఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలల్లో జాయిన్ కావాలని అన్నారు. ఉపాధ్యాయులు కూడా పాఠాలు బోధించే విషయంలో అలసత్వం లేకుండా పనిచేయాలని, ఈ ఏడాది ఉత్తమ ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాల సన్నాహక సమావేశం



*అశ్వారావుపేట రూరల్, జూన్ 14 ప్రభాతవార్త:*
అశ్వారావుపేట మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల స్థాయి అధికారుల, వైద్య ఆరోగ్య శాఖతో వర్షాకాల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వర్షాకాలంలో సంభవించే వ్యాధులు, తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. వర్షాకాలంలో దోమలు, ఈగలు వృద్ధి చెందే అవకాశం ఉన్నందున వీటి నివారణకు చేపట్టేప పరిసరాల పరిశుభ్రతపై, మంగళవారం, శుక్రవారంలలో జరిపే డ్రైడేపై చర్చించారు. ప్రజల భాగస్వామ్యంతో అధికారుల సమన్వయ సహకారాలతో చర్యలు చేపట్టాలని ఎంపిడిఓ శ్రీనివాసరావు సూచించారు.

## మొద్దులమడలో ఆరోగ్య శిబిరం



*అశ్వారావుపేట రూరల్, జూన్ 14 ప్రభాతవార్త:*
అశ్వారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మండల పరిధిలోని మొద్దులమడ గ్రామంలో శుక్రవారం ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 35 మందికి సాధారణ, చిరు వ్యాధులకు చికిత్సలు అంద జేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ కృష్ణ దీపక్ రెడ్డి, సూపర్‌వైజర్ శ్రీనివాస్, ఆరోగ్య సిబ్బంది సత్యనారాయణ, చెల్లమ్మ, ఆశా కార్యకర్త పాల్గొన్నారు.




## వార్త ఆర్.ఎం జాగు వెంకటరత్నంకు మాతృవియోగం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



వార్త తెలుగు జాతీయ పత్రిక రీజనల్ మేనేజర్ జాగు వెంకటరత్నం మాతృమూర్తి జాగు సూర్యకాంతం(95) శుక్రవారం కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురై బాధపడుతున్న ఆమె శుక్రవారం పట్టణంలోని తమ నివాసంలో తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా పాత్రికేయులు, పట్టణ ప్రముఖులు, తదితరులు వెంకటరత్నం నివాసానికి చేరుకుని తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. పార్థివదేహంపై పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. భగవంతుడు కుటుంబసభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించి సూర్యాకాంతం ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

## గాలి వాన భీభత్సం

### -భారీ వృక్షాలు నేలమట్టం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా గాలివాన భీభత్సంతో పలుచోట్ల భారీ వృక్షాలు నేలరాలాయి. మండలంలోని పలు చోట్ల ఇంటి పైకప్పులు లేచిపోయాయి. చెట్లు విరిగిపడ్డాయి. బూర్గంపహాడ్ నాగినేనిప్రోలు, మొరంపల్లి బంజర, బూర్గంపహాడ్ లక్ష్మీపురం, నకిరిపేట తదితర గ్రామాల్లో కరెంటు స్థంబాల దగ్గర ఉన్న చెట్లు తీగలపై పడిపోయాయి. విద్యుత్ శాఖ అధికారులు మరమ్మత్తులు చేపట్టారు. మండల పరిధిలోని మోతె గ్రామంలో ప్రధాన రహదారిపై భారీ వృక్షాలు నేటమట్టం అయ్యాయి. వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గాలి దుమారంతో ఒకసారిగా జనజీవనం స్థంభించింది.

## ఆంధ్రాలో యాదవులకు మంత్రి పదవులు ఇవ్వడం పట్ల హర్షం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యాదవ్ సామాజిక వర్గానికి సముచిత స్థానం కల్పించిందని ఎన్‌డీఏ కూటమికి తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకుడు, టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు గల్లా నాగభూషయ్య హర్షం వ్యక్తం చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని యాదవులు రాజకీయంగా ఉన్నత స్థానాలలో అధిరోహిస్తున్న సందర్భంగా శుక్రవారం అయినా ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కొలుసు పార్థసారథి యాదవ్ నూజివీడు ఎమ్మెల్యే సవిత యాదవ్, పెనుగొండ ఎమ్మెల్యే సత్యకుమార్‌యాదవ్ మంత్రులుగా ప్రాతినిధ్యం కల్పించినందుకు ఎన్డీఏ కూటమికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఇటీవల ఆంధ్రాలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో గాజువాక నియోజకవర్గం నుంచి రాష్ట్రంలోని అత్యధికంగా 95వేల మెజార్టీలో గెలుపొందిన పల్లా శ్రీనివాస్‌యాదవ్‌కు తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడుగా నియమించిన టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆంధ్రాలో యాదవుల పట్ల చూపిస్తున్న ఆదర అభిమానాలకు ప్రాముఖ్యతకు తెలుగు రాష్ట్రాలలో ఉన్న సమస్త యాదవులందరి తరుపున ధన్యవాదాలు తెలియజేశారు.

## నేత్రపర్వంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం నేత్రపర్వంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీక, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం పీహెచ్‌సీ పరిధిలో గల గ్రామాలలో జరుగుతున్న ర్యాపిడ్ ఫీవర్ సర్వే, డ్రైడే డ్రైడే కార్యక్రమాలను శుక్రవారం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి సందర్శించారు. వర్షాకాలంలో సంభవించే సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉంచకుండా చూసుకోవాలని వివరించారు. జ్వరాలు వచ్చిన వెంటనే దగ్గరలో ఉన్న ఆశ కార్యకర్తను ఆరోగ్య కార్యకర్తల దగ్గర కానీ, రక్త పరీక్ష చేయించుకోవాలని తగ్గకపోతే దుమ్ముగూడెం పీహెచ్‌సీకు వచ్చి చూపించుకోవాలని తెలిపారు.

## బియ్యం, నిత్యావసరాలు పంపిణీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం పెద్దబండిరేవు గ్రామానికి చెందిన అంగవైకల్యంతో బాధపడుతున్న సోయం రాముకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు పిలకా వెంకటరమణారెడ్డి 25 కేజీల బియ్యం, బట్టలు, కూరగాయలు, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని విద్యుత్ సరఫరాలో శనివారం అంతరాయం కలగనుందని దుమ్ముగూడెం విద్యుత్ శాఖ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్ణశాల ఉపకేంద్రంలో మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరాను ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు నిలిపివేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కావున వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## అగ్నిప్రమాదంలో పూరిల్లు దగ్ధం

### -భారీగా ఆస్తి నష్టం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు గ్రామమైన పత్తిపాక గ్రామంలో శుక్రవారం ప్రమాదవశాత్తు ఒక పూరిల్లు అగ్ని ప్రమాదం సంబవించి పూర్తిగా దగ్ధమైంది. పత్తిపాక గ్రామానికి చెందిన ఉయిక భద్రయ్య అనే వ్యక్తికి చెందిన ఇంట్లో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి ఇంట్లో ఉన్న ధాన్యం, వంట సామాగ్రి దుస్తులు, కొంత నగదు అగ్ని ప్రమాదంలో పూర్తిగా దగ్ధమయ్యాయి. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఈ అగ్నిప్రమాదం సంబవించింది. చుట్టుపక్కల వారు మంటలను అదుపు చేయడానికి శత విధాల ప్రయత్నించిన మంటలు అదుపులోకి రాకపోవడంతో ఇల్లు పూర్తిగా దగ్ధమైంది.

## డిగ్రీ కళాశాలలో స్పాట్ కౌన్సిలింగ్‌కు దరఖాస్తుల ఆహ్వానం

### -ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్

భద్రాచలం, ప్రభాతవార్త :



2024 - 2025 విద్యా సంవత్సరంకు తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల (బాలురు) డిగ్రీ కళాశాల మణుగూరు మిట్టగూడెం నందు ప్రథమ సంవత్సరంలో ప్రవేశం పొందుటకు స్పాట్ అడ్మిషన్ల ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17వ తేదీ నుంచి 23వ తేదీ ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల నుంచి ధృవీకరణ పత్రాలు నేరుగా కళాశాలలో సమర్పించాలని ఆయన అన్నారు. పైన తెలిపిన విధంగా ధరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు తదుపరి మెరిట్ జాబితా ఈ నెల 25వ తేదీన ప్రకటించి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని ఇతర వివరాల కొరకు 7901097698,7989243996లు ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని ఆయన కోరారు.

## రక్తదానం చేయడమంటే ప్రాణదానం చేసినట్లే

### -సీఐ రాజువర్మ

చర్ల, ప్రభాతవార్త :

ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో (సీహెచ్‌సీ) మదర్‌థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని డా.సాయివర్ధన్‌తో కలిసి రిబ్బన్ కట్ చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. రక్తదానం చేయడం వలన మనిషి ఎంతో ఆరోగ్యంగా ఉంటాడని, కొత్తరకం బాడీలో తయారవుతుందని రక్తదానం చేయడమంటే ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని కాపాడి పునఃర్జన్మ ఇచ్చినట్లేనని అన్నారు. ముందుగా ఎస్సైలు నూరి నర్సిరెడ్డి, కానిస్టేబుల్ రవీందర్, మేమున్నాం కమిటీ చైర్మన్ నీలి ప్రకాష్, కొత్తపల్లి ఆంజనేయులు రక్తదానం చేసి యువతకు ప్రేరణ కలిగించారు. శిబిరంలో మహిళలు, యువత కలిసి మొత్తం 60 మందికి పైగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మదర్‌థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు కొప్పుల మురళి, రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి రామాంజనేయులు, రాము, కురుకుందాల జితేంద్రకుమార్, సామ్యూల్, ప్రసాద్, నాగేంద్ర, చందు, రాము ప్రభుత్వ ఏరియా వైద్యశాల బ్లడ్ బ్యాంకు టెక్నీషియన్‌లు చందు, నవీన్, శ్రీనివాస్, పాషా, రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకు టెక్నీషియన్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదకర విద్యుత్ లైన్లు తొలగించండి

### స్పందించిన మంత్రి తుమ్మల
### లైన్ల మార్పిడికి నిధులు మంజూరు

*రఘునాథపాలెం, జూన్ 14, ప్రభాతవార్త:*

ప్రమాదకర విద్యుత్తు లైన్లో తొలగించి ప్రజలకు విముక్తి కలిగించాలని కోరుతూ శుక్రవారం రఘునాథపాలెం విద్యుత్ శాఖ ఏడిఈ సంజీవ్‌కుమార్ సంజయ్‌కుమార్‌ను ఆదేశించారు. ఖమ్మం నియోజకవర్గానికి ప్రాధమిక వహిస్తున్న రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ చేనేత జోలిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బాధితులు స్వయంగా కలిసి విన్నవించారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు పల్లెబోయిన చంద్రయాదవ్, ఈ మేరకు ఆ ప్రాంతంలో నివశిస్తున్న ప్రజలతో కలిసి 33/11 కెవి లైన్లు ఇండ్లపై ఉండటం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల లైన్ల మార్పిడికి అవసరమైన నిధులు రెండు లక్షల ఇరవై ఒక్క వెయ్యి తొమ్మిది వందల



నలభై ఏడు రూపాయల చెక్కులు సంబంధిత విద్యుత్ శాఖ ఏడికి అందజేశారు. తక్షణమే అట్టి నిధులతో పనులు ప్రారంభించి పొంచి ఉన్న ప్రమాదకర విద్యుత్ లైన్లను మార్చి ప్రజల సమస్యలను తొలగించాలని తద్వారా విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.

# మహాసభ ఏర్పాట్లను పరిశీలించిన టీయూడబ్ల్యూజే నేతలు

*ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త:*

ఈనెల 19,20 తేదిల్లో రెండు రోజుల పాటు ఖమ్మం నగరంలో ఉషాహరి కన్వెన్షన్‌లో జరగనున్న తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయుడబ్ల్యూజే) రాష్ట్ర తృతీయ మహాసభ ఏర్పాట్లను సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నగునూరి శేఖర్, కె.విరాహత్ అలీలు శుక్రవారంనాడు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సభా వేదికను బోజన ఏర్పాట్లను వసతి సౌకర్యాన్ని వారు పరిశీలించారు. మహాసభ ఏర్పాట్ల కోసం నియామకమైన ఆయా కమిటీలతో వారు సమావేశమై సమీక్ష జరిపారు. అనంతరం యూనియన్ స్టిక్కర్లను ఆవిష్కరించి మీడియా సమావేశాన్ని నిర్వహించి మహాసభ నిర్వహణ గురించి వివరించారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రాంనారాయణ, ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, నాయకులు



రవీంద్ర శేషు, వేణుగోపాల్‌రావు, నర్వనేని వెంకట్రావ్, ఎన్.వెంకట్‌రావు, పాపారావు, మురహరి,ఆవుల శ్రీనివాస్, సైదులు, ఖదీర్ తదితరులు హాజరయ్యారు.

# రాష్ట్ర మహాసభల లోగోను ఆవిష్కరించిన రాష్ట్ర నాయకులు

*ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త:*



ఈ నెల 19,20 తేదిల్లో ఖమ్మం నగరంలో అట్టహాసంగా జరగనున్న టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర తృతీయ మహాసభల సందర్భంగా లోగోను ఆ సంఘం రాష్ట్ర నాయకులు శుక్రవారం ఆవిష్కరించారు. రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు నగునూరి శేఖర్, విరాహతలి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.రామనారాయణ, రాష్ట్ర కమిటి సభ్యులు అమరవాది రవీంద్రశేషు, మాటేటి వేణుగోపాల్, సామినేని మురారి,ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకటరావు, ఎస్‌డి ఖదీర్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అద్యక్ష కార్యదర్శులు ఆవుల శ్రీనివాసరావు, కనకం సైదులు, నాయకులు నల్లజాల వెంకటరావు, నగర అధ్యక్ష కార్యదర్శులు మైసా పాపరావు, చెరుకుపల్లి శ్రీనివాసరావు,జిల్లా ఉపాధ్యక్షులు మోహిద్దిన్, జిల్లా నాయకులు నామ పురుషోత్తం, శివానంద, జనార్ధనచారి, ఏలూరి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో టిప్పర్లు అప్పగింత

*క్రైంఖమ్మం, ప్రభాతవార్త:*

అనధికారికంగా ఎలాంటి అనుమతులు లేకుండా చెరువులో మట్టి తీసి అక్రమంగా తరలిస్తున్న టిప్పర్లను ఖానాపురంహావేలి పోలీస్ స్టేషన్‌లో అప్పగించిన సంఘటన ఇదిహావేలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ చెరువులో మట్టి తవ్వకాలు నిర్వహిస్తున్నారు. దీన్ని గమనించిన సంబంధిత శాఖ అధికారి తనిఖీ సందర్భంలో వాస్తవాలు వెలుగు చూడడంతో అక్కడిక్కడే టిప్పర్లు పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించారు. ఎవరైనా ముందస్తుగా ప్రభుత్వ నిబందనల ప్రకారం అనుమతులు తీసుకోకుండా అక్రమ పద్ధతుల్లో మట్టి తవ్వకాలు జరిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నిరుత్సాహానికి గురైన వ్యక్తి మృతి కేసు

*క్రైం ఖమ్మం, జూన్ 14, ప్రభాతవార్త:*

గత నాలుగేళ్లుగా పక్షవాతంతో బాధపడుతూ అనారోగ్యంతో పాటు నిరుత్సాహానికి గురై ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటనపై కేసు నమోదు అయిన వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో హామాలీ కూలీగా పనిచేస్తున్న కె.నరసింహారావు 57 అనే వ్యక్తి పురుగుల మందు తాగి మృతి చెందాడు. అనారోగ్యంతో పాటు మరోవైపు మద్యానికి కూడా బానిస అయ్యాడు. ఈనేపథ్యంలో మార్కెట్ సమీపంలోని తోటి కూలీలు స్థానికుల సహకారంతో సమాచారం అందించి ఆసుపత్రికి తరలించగా మరణించాడు. శవ పంచాంగం అనంతరం పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించడంతో అంత్యక్రియలు నిర్వహించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మున్సిపాలిటీలో ఫండ్స్ లేవు

**- డవెలప్‌మెంట్ పనులు ఆగిపోయాయి**

**- విద్యుత్ లైట్ల సప్లై లేదు**

**- మణుగూరు మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు**

*మణుగూరు, ప్రభాతవార్త, :*



మణుగూ రు మున్సిపాలిటీలో ఫండ్స్ లేవని, ఇంటి పన్నులు సరిగా రావడం లేదని, డవెలప్‌మెంట్ పనులు ఆగిపోయాయని మున్సిపల్ కమిష నర్ ఎం. ఉమామహేశ్వ రరావు అన్నారు. ఆయన శుక్రవారం ప్రభాతవార్తతో మాట్లాడారు. మణుగూరు పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న మొట్లవాగు, కట్టువాగు పూడికతీత పనుల కోసం సింగరేణి సంస్థకు మూడుసార్లు లెటర్లు పంపామన్నారు. విద్యుత్ లైట్ల కొరత ఎక్కువ ఉందని, ఈఎస్ఎల్ కంపెనీ కాంట్రాక్టర్ లైట్లు సప్లై చేయడం లేదన్నారు. ప్రతిరోజు పారిశుధ్యం పనులు నిర్వహించే 10 మంది సిబ్బంది విధులకు హాజరుకావడం లేదని, 30మంది మాత్రమే వస్తున్నారని అన్నారు. వర్షాలు వస్తున్నందున పారిశుధ్య పనులపై దృష్టిపెట్టామన్నారు. ఈ రెండుమూడు రోజుల్లో దోమల నివారణకు ఫాగింగ్ పనులు చేపడతామన్నారు. ఇప్పటివరకు మున్సిపాలిటీ పన్నుల రూపంలో రూ.46 లక్షలు వచ్చాయన్నారు. ఇంకా రూ.2కోట్ల వరకు రావాలన్నారు. ఇంటి పన్నులు ఎవ్వరూ సరిగ్గా కట్టడం లేదని, సుమారు రూ.2కోట్లు ఆగిపోయాయన్నారు. నిధులు లేక డవెలప్‌మెంట్ పనులు కూడా జరగడం లేదని ఆయన తెలిపారు.




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్**

## విజయవంతమైన రక్తదాన శిభిరం

*ఖమ్మం కల్చరల్, ప్రభాతవార్త:*



ఖమ్మం రెడ్ క్రాస్ సంస్థ కార్యాలయం నందు శుక్రవారం నిర్వహించిన రక్తదాన శిభిరం విజయవంతమైంది. దాదాపుగా 50 మంది రక్తదానం చేసినారు. ఈ కార్యక్రమం నిర్వహణ రెడ్ క్రాస్ సంస్థ ఖమ్మం చైర్మన్ డా.వి.చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి సాదినేని జనార్దన్ ఆదేశాల అనుసరించి సంస్థ వైస్ చైర్మన్ ఆర్.రవీందర్‌రావు, కార్యదర్శి గుదిమళ్ల సూర్యప్రకాశరావు పర్యవేక్షణ బాధ్యత నిర్వహించినారు. ఈ శిభిరంలో ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ డాక్టర్ యన్.శ్రీనివాసరావు, కొత్త సత్య నారాయణరెడ్డి, రిటైర్డ్ పోలీస్ డిప్యూటీ సూపరింటెండెంట్ నరసయ్య, అనాశి రాధాకృష్ణ, జిల్లా వెంకటేశ్వర్లు, మూలగుండ్ల శ్రీహరి, గజేంద్రుల నాగేశ్వరరావు, తాతా రాఘవయ్య, గట్టు మోహన్, మల్లం ఆంజ నేయులు, టి.వెంకటేశ్వర్లు, మహమ్మద్ గౌసు, సాయికుమార్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నేత కేవిపికి జిల్లా నేతల ఘన స్వాగతం

**శ్రీరాముని దర్శనానికి భద్రాచలం వెళ్తున్న రామచంద్రరావు**

*కార్పొరేషన్, ప్రభాతవార్త:*



ఖమ్మానికి చేరుకున్న కాంగ్రెస్ సీనియర్ నేత కేవిపికి జిల్లా నేతలు మాజీ కార్పొరేటర్ ఓబిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్డెబోయిన నర్సింహారావు హైద్రాబాద్ సిటీ కాంగ్రెస్ నేత రాముల యాదగిరి, కార్పొరేటర్ కొప్పెర ఉపేందర్‌లు కోదాడ క్రాస్‌రోడ్డు వద్ద కెవిపిని శాలువాతో సత్కరించి శుక్రవారం ఘన స్వాగతం పలికారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అంతరంగిక మిత్రుడు, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నేత కెవిపి రామచంద్రరావు భద్రాచలం రాముని దర్శనానికి వెళుతున్న సందర్భంలో కోదాడ క్రాస్ రోడ్డు వద్ద వారిని అప్యాయంగా పలకిరించారు. కెవిపిని కలిసిన వారిలో మాజీ కౌన్సిలర్ తాళ్లూరి హన్మంతరావు, జగదీష్, బొల్లిశెట్టి నాగేశ్వరరావు, బెడదం సత్యనారాయణ, దొడ్డా అశోక్, నల్లపు శ్రీను, నాగిశెట్టి కృష్ణ, తాళ్లూరి రాజేష్ తదితరులు ఉన్నారు.

## మీరు అర్హులా దరఖాస్తులు చేసుకోండి

*క్రైం ఖమ్మం, జూన్ 14, ప్రభాతవార్త:*

ఖమ్మం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పోలీస్‌శాఖ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న కృష్ణ ప్రసాద్ మోమోరియల్ ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల చైర్‌పర్సన్ నిష్టాశర్మ తెలిపారు. మీరు అర్హత కలిగి ఉంటే ఇంకెందుకు ఆలస్యం చేయకుండా తక్షణమే ఈ క్రింది విధంగా సబ్జెక్టుల వారీగా బోధించుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. హైస్కూల్ బయాలజీ టీచర్‌కు బిజెడ్‌సి ఎంఎస్సీ, బీఈడి అర్హత కలిగి ఉండాల్సి ఉంటుందని తెలిపారు. అన్ని సబ్జెక్టులకు ఏదైనా డిగ్రీ అర్హత కంప్యూటర్‌లో ఒక సబ్జెక్టుకు అవగాహన కలిగిఉన్నవారు దరఖాస్తులు చేసుకోవచ్చని కోరారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈ నెల 17వ తేది సోమవారం లోపు అందజేయాలని వివరించారు. పూర్తి అదనపు సమాచారం కొరకు మొబైల్ నెంబర్ 9440525093 సంప్రదించి అవసరమగు సమాచారాన్ని తెలుసుకోవచ్చని స్పష్టం చేశారు.




## ఎన్ఎంఎంఎస్ పోటీపరీక్షలో సత్తాచాటిన మల్లెలమడుగు విద్యార్థులు

అశ్వాపురం,జూన్14,(ప్రభాతవార్త).







2023 డిసెంబర్ కొత్తగూ డెంలో నిర్వహించిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పోటీ పరీక్షలో మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థులు సత్తా చాటారు. పోటీపరీక్షలు రాసిన నేతల అక్షా బత్తిని రక్షిత జొన్నలగడ్డ హర్షవర్ధన్ రెడ్డి మైపా శ్రీవర్ష బాణాల సృజన ఐదుగురు విద్యార్థులు స్కాలర్‌షిప్‌కు అర్హత సాధించారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన విద్యార్థులను ఉన్నత చదువులకై ప్రోత్సహించేందుకు డ్రాపౌట్స్‌ను అరికట్టేందుకు కేంద్రప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది.దేశవ్యాప్తంగా పోటీపరీక్షల ద్వారా లక్ష మంది విద్యార్థులను ఎంపికచేసి వారికి సంవత్సరానికి 12వేల రూపాయల చొప్పున ఇంటర్మీడియట్ పూర్తయ్యేవరకు విద్యార్థుల బ్యాంక్ ఖాతాలో జమ చేస్తారు. పోటీ పరీక్షల్లో విద్యార్థులు అర్హత సాధించేందుకు కృషిచేసిన ప్రధానోపాధ్యాయుడు గోపీ వరప్రసాద్‌కు ఉపాధ్యాయులకు విద్యార్థులకు ఎస్ఎంసీ చైర్మన్ పెనుబల్లి రమాదేవి కో ఆప్షన్‌సభ్యులు కమటం వెంకన్న సింగం శ్రీధర్ అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

అశ్వాపురం,జూన్14,(ప్రభాతవార్త).



ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను బోధిస్తారని పిల్లలను సర్కారు బడులలో చదివించాలని ఎంపీపీ ముత్తినేని సుజాత అన్నారు. శుక్రవారం ఆమె జగ్గారం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన అమ్మ ఆదర్శ పాఠశాల బడిబాట అక్షరాభ్యాస కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా ఆమె పిల్లలకు అక్షరాలు దిద్దించి వారికి పాఠ్య పుస్తకాలు నోట్‌బుక్స్ ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులతో పాటు తర్ఫీదుపొందిన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య బోధిస్తున్నందున మండల ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జి వరప్రసాద్ మండల ప్రత్యేక అధికారి బి వీరన్న పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్‌సూరి తదితరులు పాల్గొన్నారు.

## బాలికపై అత్యాచారం

మణుగూరు, (ప్రభాతవార్త), జూన్ 14 :

మణుగూరు మండలంలో మైనర్ బాలిక(9)పై అత్యాచారం చేసిన జానంపేట పీహెచ్‌సీలో పనిచేసే ఔట్‌సోర్సింగ్ ఫార్మసిస్ట్ ఉద్యోగిని అరెస్ట్‌చేసినట్లు శుక్రవారం పోలీసులు తెలిపారు. మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 12న మణుగూరులో ఇంటి వద్ద మెట్లపై కూర్చొని ఉన్న బాలికను పినపాక మండలం జానంపేట పీహెచ్‌సీలో ఔట్‌సోర్సింగ్ ఫార్మసిస్ట్ ఉద్యోగిగా పనిచేస్తున్న గాడిద శ్రీనివాస్ నోరుమూసి డాబాపైకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేసి నిందుతున్ని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## ప్రభుత్వ కళాశాలలో మెరుగైన విద్య

**- కళాశాల ప్రిన్సిపాల్ శేషుబాబు**

పినపాక, జూన్ 14, (ప్రభాతవార్త)



మండల కేంద్రంలో గల ప్రభుత్వ కళాశాలలో ప్రయివేటు కళాశాలల కంటే మెరుగైన విద్యను అందించి మెరుగైన ఫలితాలు సాధించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ శేషుబాబు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కళాశాల సిబ్బందితో కలిసి ఆయన శుక్రవారం ఇ.బయ్యారంలో పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను స్వయంగా కలిసి పినపాక జూనియర్ కళాశాలలో అడ్మిషన్ల విషయమై మాట్లాడారు. జూనియర్ కళాశాలలో తెలుగు మీడియంతో పాటు ఇంగ్లీషు మీడియం సైతం అందుబాటులో ఉందని ఆయన తెలిపారు. అదేవిధంగా కళాశాలకు వచ్చే విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు అందిస్తున్నట్టుగా తెలిపారు. కళాశాలకు దూర ప్రాంతం నుంచి వచ్చే బాలురకు హాస్టల్ సౌకర్యం ఉందని, అమ్మాయిలకు సైతం ఏర్పాటు చేస్తామని తెలిపారు. జూనియర్ కళాశాలలో అడ్మిషన్ పొందాలనుకునే విద్యార్థుల తల్లిదండ్రులకు అందించే సౌకర్యాలను, కళాశాలలో గల సౌకర్యాలను వివరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గురుకుల డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లకు ధరఖాస్తుల ఆహ్వానం

**- గురుకుల(బాలుర) డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అనూష**

మణుగూరు, (ప్రభాతవార్త), జూన్ 14 :

మణుగూరు ప్రభుత్వ గిరిజన సంక్షేమ గురుకుల(బాలుర) డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశం పొందుటకు స్పాట్ అడ్మిషన్ల కొరకు ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ అనూష తెలిపారు. ఆమె శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 17వ తేదీ నుంచి 23 వ తేదీ వరకు ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు సంబంధిత ధృవీకరణ పత్రాలను నేరుగా కళాశాలలో సమర్పించి ధరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. మెరిట్ ఆధారంగా జాబితాను ఈ నెల 25వ తేదీన ప్రకటించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాల కోసం 7901097698, 7989243996 ఫోన్ నెంబర్లకు సంప్రదించవచ్చునని ఆమె తెలిపారు.

## బోగస్ ఆస్తిపత్రాలతో బురిడీ

(మొదటి పేజీ తరువాయి)

వృద్ధురాళ్లు, ఒంటరి, అమాయక మహిళలే లక్ష్యంగా అమ్మా, అక్కా చెల్లి అని సంబోధిస్తూ వడ్డీ ఆశచూపి భారీ మొత్తంలో డబ్బు కాజేసే కేటుగాడి గురించి ప్రజలకు తెలియజేయటంతో పాటు తమలా ఇతర మహిళలు మోసగాడి వరకు చిక్కుకుండా జాగ్రత్త పరచాలన్న ఉద్దేశ్యంతో మీడియా ముందుకు వచ్చామన్నారు. తమను మోసపోయిన కన్నీటిగాధలను విలేకరుల సమావేశంలో వివరించారు. కనకపూడి లక్ష్మీ అనే వృద్ధురాలు మాట్లాడుతూ రవీంద్రనాథ్ సింగు తన డబ్బు తీసుకొని ఉడాయించటం వల్ల దిక్కులేని స్థితికి గురయ్యానని విలపించింది. రవీంద్రనాథ్‌సింగు మధ్యవర్తిగా ఉండి తనకు రెండు గదుల ఇల్లు కొనిస్తానని నమ్మించి రూ.14లక్షల రూపాయలు తీసుకోవటంతో పాటు వడ్డీ చెల్లిస్తానని తన నుంచి మరో పాతిక లక్షలు కాజేశాడని చెప్పింది. ఇల్లు రిజిస్ట్రేషన్ చేయిస్తున్నాను అని నమ్మిస్తే రూ.5.80లక్షలను తన బ్యాంకుఖాతా ద్వారా రవీంద్రనాత్ సింగుఖాతాకు చెల్లించానని మిగతా డబ్బును నగదు రూపంలో అతని చేతికి ఇచ్చానని వాపోయింది. నాలుగోతరగతి చిరుద్యోగిగా రిటైర్డ్ అయ్యానని తన రిటైర్మెంట్ డబ్బుపై కన్నేసిన రవీంద్రనాథ్‌సింగు పథకం ప్రకారం కాజేశాడని వాపోయింది. అతను కుదవపెట్టిన ఆస్తి పత్రాలను తనిఖీ చేయిస్తే అవి ఎందుకు పనికిరాని బోగస్ పత్రాలుగా తేలాయన్నారు. మిగతా మహిళలు మాట్లాడుతూ తాము రవీంద్రనాద్ సింగు మాయమాటల మోసానికి తాము ఎలా బలయ్యింది వివరించారు. తమను మోసం చేసి భారీ మొత్తంతో పత్తాలేకుండా పోయిన కేటుగాడు క్షత్రియ రవీంద్రనాథ్‌సింగ్‌ను పట్టుకొని తమకు న్యాయం చేయించాలని బాధిత మహిళలు కన్నీటి పర్యంతమయ్యారు. తమను మోసగించిన విషయమై పోలీసులకు ఫిర్యాదు చేశామని తమకు జరిగిన అన్యాయంపట్ల పోలీసులు సానుకూలంగా స్పందించి కేసు నమోదు చేసినా కేటుగాడిని వెదికి తాము మోసపోయిన డబ్బు ఇప్పించటంలో తీవ్రజాప్యం జరుగుతోందన్నారు. మోసం చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రతిఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

మణుగూరు, (ప్రభాతవార్త), జూన్ 14 :



ప్రతిఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండలంలోని చెరువుముందు సింగారం, బాపూజీనగర్ గ్రామాల్లో అమ్మ ఆదర్శపాఠశాల బడిబాట, సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాలలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన విద్య అందిస్తుందని, అన్ని సౌకర్యాలను పాఠశాలల్లో కల్పించడంతో పాటు విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, దుస్తులు అందజేస్తుందన్నారు. తొలుత పాఠశాలలోని విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించి పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్, దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వీరాస్వామి, ఎండీవో శ్రీనివాసరావు, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఏపీఎం అహ్మదుల్లా, ఎంపీటీసీ జి.కోటేశ్వరరావు, మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, కూరపాటి సౌజన్య, గాండ్ల సురేష్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఐసీడీఎస్ సీడీపీవో, సూర్వైజర్లు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎంవీటీసీలో క్యాంటీన్ ఏర్పాటుచేయాలి

**- ఏరియా ఎంవీటీసీ మేనేజర్‌కు టీబీజీకేఎస్ వినతి**

మణుగూరు, (ప్రభాతవార్త), జూన్ 14 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎంవీటీసీ కార్యాలయం నందు ఫీడర్ క్యాంటీన్ సేవలు ఏర్పాటుచేయాలని ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఇన్‌చార్జి నాగెల్లి వెంకటేశ్వర్లు శుక్రవారం ఎంవీటీపీ మేనేజర్ జి.నాగేశ్వరరావును కలిసి వినతిపత్రం అందజేశారు. అధికారులు లక్ష్మణ్, బాలకృష్ణ, హనుమంతు, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భార్యపై హత్యాయత్నం చేసిన భర్తకు పదేళ్ల జైలుశిక్ష

**- రూ.5వేల జరిమానా**

జనగామ టౌన్, జూన్ 14 (ప్రభాతవార్త) :

భార్యపై హత్యాయత్నం చేసిన భర్తకు జనగామ కోర్టు అసిస్టెంట్ సెషన్స్ జడ్జి సి.విక్రమ్ గురువారం పదేళ్ల జైలుశిక్షతోపాటు రూ.5వేల జరిమానా విధించారు. పోలీసుల కథనం ప్రకారం... రఘునాథపల్లి మండలం జాఫర్‌గూడెంకు చెందిన బత్తుల నర్సయ్యకు నర్మెట మండలం గండిరామారానికి చెందిన రజితతో వివాహం జరిగింది. కాగా, భార్యపై అనుమానం పెంచుకున్న భర్త నర్సయ్య 2022లో రజితపై గొడ్డలితో హత్యాయతనం చేయడంతో పోలీసులు కేసునమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు. వాదోపవాదనలు ముగిసిన అనంతరం గురువారం నిందితుడికి కోర్టు పదిసంవత్సరాల జైలు శిక్షతోపాటు రూ.5వేల జరిమానా విధించింది. బాధితురాలు తరుపున వాదనలు వినిపించిన న్యాయవాది పీపీ స్టీఫెన్, సహాయకురాలు శ్రీదేవి, న్యాయవాదులు హర్షం వ్యక్తంచేశారు.

## సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

తరిగొప్పుల, జూన్ 14 (ప్రభాతవార్త) :

తరిగొప్పుల మండలకేంద్రంలోని స్థానిక రైతు వేదిక భవనంలో ఎంపీపీ జొన్నగోని హరిత సుదర్శన్‌గౌడ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఏర్పాటుచేశారు. ఈసమావేశానికి కొన్నిశాఖల అధికారులు గైర్హాజరు అయ్యారు. హాజరైన అధికారులు తమ ప్రగతి నివేదికను సభకు విన్నవించాడు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉన్నందున వైద్యశాఖ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. ఎంపీటీసీ అర్జుల మధుసూదన్‌రెడ్డి ప్రస్తుత వర్షాకాల సీజన్‌లో రైతులకు ఎరువుల కొరత ఉండకుండా చూడాలని డీసీసీబీ డైరెక్టర్ కేశిరెడ్డి ఉపేందర్‌రెడ్డిని కోరారు. అనంతరం గ్రామాలకు సేవలు అందించిన తాజా మాజీ సర్పంచ్‌లను ఎంపీపీ శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందచేశారు. ఎంపీడీఓ ఆలేటి దేవేందర్‌రెడ్డి, ఎంపీఓ ఆగ మిస్త్రా ఆలం, జడ్పీటీసీ ముద్దసాని పద్మజా వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ చెన్నూరి ప్రమీల సంజీవ, ఎంపీటీసీలు భూక్య జూంలాల్, తుపాకుల మంగా, మాజీ సర్పంచ్‌లు దామెర ప్రభుదాస్, పాల్గొన్నారు.

# పురోగమన ఆధునిక భారతం మార్క్సిజంతోనే సాధ్యం





**- సామాజిక రుగ్మతలు పారద్రోలే బాధ్యత కమ్యూనిస్టులదే**

**- ఎమ్మెల్యే కూనంనేని**

*పాల్వంచ, జూన్ 14 - ప్రభాతవార్త:*

దేశంలో నానాటికీ గతి తప్పుదున్న మితిమీరిన పరిస్థితులు గాడిలో పడాలన్నా, పురోగమన ఆధునిక భారతాన్ని చూడాలన్నా మార్క్సిజం సిద్ధాంతం ఒక్కటే దిక్కని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. పాల్వంచ కేంద్రంగా రెండు రోజుల పాటు జరుగుతున్న సీపీఐ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను ఆయన మొదటి రోజు శుక్రవారం సీపీఐ జెండా ఎగురవేసి ప్రారంభించారు. అనంతరం జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ.. మానవునికి మెరుగైన జీవన విధానాన్ని అందించగలిగేది మార్క్సిజం మాత్రమేనని అన్నారు. సేఆమాజిక ఆర్థిక అసమానతలను రూపుమాపి సమసమాజాన్ని స్థాపన జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. భారతదేశ రాజ్యాంగాన్ని ప్రజాస్వామిక భావాలను ప్రజల సాంఘిక సమానత్వం, సాంస్కృతిక జీవ వైవిద్యాన్ని కాపాడాల్సిన బాధ్యత కమ్యూనిస్టులపైనే ఉందని అన్నారు శతాబ్దపు విప్లవోద్యమంలో అనేక ఎత్తుపల్లాలను కమ్యూనిస్టు పార్టీ చవి చూసిందని, ఆ నాటి



నుంచి నేటి వరకు పీడిత, తాడిత ప్రజలకు అంగడా ఎర్రజెండా నిరంతరం ఎగురుతూనే ఉందని అన్నారు. అధికారం ఉన్నా లేకున్నా పదవులు ఉన్నా లేకపోయినా ప్రజలను ఏకం చేసి ప్రభుత్వాల ద్వంద నీతిని ఎండగడుతూ ముందుకు సాగడమే కమ్యూనిస్టు నిజమైన సిద్ధాంతం అన్నారు. ప్రొఫెసర్ ఖాసీం పాల్గొని సామాజిక విప్లవభావజాలం నుంచి దేశాన్ని కాపాడుకోవాలని అన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొల్లోజు అయోధ్య, రాష్ట్ర సేమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, మున్నా లక్ష్మీకుమారి, ఏపూరి బ్రహ్మం, సరెడ్డి పుల్లారెడ్డి, ఎసవో సలీం, చంద్రగిరి శ్రీనివాసరావు, కమటం వెంకటేశ్వరరావు, సలిగంటి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, చంద్ర నరేంద్రకుమార్, దేవరకొండ శంకర్, మండల, పట్టణ కార్యదర్శులు వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, అదుసుమల్లి సాయిబాబా, గుండెపిన్ని వెంకటేశ్వరరావు, భూక్యా దస్రు, డి.సుధాకర్, పద్మానాభరాజు, గుగులోత్ రాంచందర్, బందం నాగయ్య, బొర్రా కేశవులు, రామకృష్ణ, ఉయికే అనంతనేని సురేష్, మువ్వ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## ధరణి సమస్యల పరిష్కారం



*కొత్తగూడెం కలెక్టరేట్, జూన్14 - ప్రభాతవార్త:*

ధరణి సమస్యలను వేగంగా పరిష్కరించాలని సీసీఎల్ నవీన్‌మిత్తల్ అన్నారు. ధరణి సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ పాల్గొన్నారు. జిల్లావ్యాప్తంగా వచ్చిన దరఖాస్తులు, తాజాగా వచ్చిన దరఖాస్తుల వివరాలను సీసీఎల్ అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతు ధరణి దరఖాస్తుల్లో 80శాతం విచారణ పూర్తి అయ్యాయని మిగిలిన 20శాతం త్వరలో పూర్తి చేస్తామన్నారు. వీడియో సమావేశం అనంతరం ఆర్డీవోలు, తహసిల్దార్లతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధు, దామోదర్, డీఆర్వో రవీంద్రనాథ్, తహసిల్దార్లు పాల్గొన్నారు.

## చిన్నారులకు అక్షరాభ్యాసం



*చంద్రుగొండ, జూన్ 14 - ప్రభాతవార్త:*

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని పోకలగూడెం ప్రాథమిక పాఠశాలలో ఎంఈవో సత్యనారాయణ ఆధ్వర్యంలో నూతనంగా 1వ తరగతిలో చేరిన చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి సత్యనారాయణ, కాంప్లెక్స్ హెచ్ఎం వెంకటరమణ, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ తులిసమ్మ, హెచ్ఎం రామకృష్ణ, ఉపాధ్యాయులు ప్రసాద్, లలిత పాల్గొన్నారు.

## జాతీయ స్కాలర్‌షిప్‌కు నలుగురు విద్యార్థులు ఎంపిక



*జూలూరుపాడు, జూన్ 14 - ప్రభాతవార్త:*

గత ఏడాది డిసెంబర్‌లో జరిగిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొమ్ముగూడెం పాల్వంచ మండలానికి చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ మేరకు హెచ్ఎం, జిల్లా పరీక్షల అధికారి మాధవరావులు అభినందించారు. విద్యార్థుల ఎంపిక పట్ల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. వీరికి ఏడాదికి రూ.12 వేలు చొప్పున నాలుగు సంవత్సరాలు స్కాలర్‌షిప్ అందుతుందని అన్నారు.

## సీజ్ చేసిన వాహనాలకు ఈ నెల 27న వేలం



*కొత్తగూడెం క్రైం, జూన్ 14 - ప్రభాతవార్త:*

జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో వివిధ కేసుల్లో సీజ్ చేసిన, ఆన్ క్లెయిమ్డ్‌గా నిర్ధారించబడిన 323 వాహనాలను ఎస్పీ రోహిత్‌రాజు ఆదేశాల మేరకు ఈ నెల 27వ తేదీన వేలంపాట నిర్వహించనున్నట్లు ఎంటీవో సుధాకర్‌రావు తెలిపారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషనర్లలో సీజ్‌చేసిన, వదిలివేయబడిన వాహనాలను వాటి యజమానులు తిరిగి పొందకపోవడంతో ఈ వాహనాలను జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఉంచడమైందని, ఇందులో 306 బైక్‌లు, 17 ఆటో, కార్‌లు మొత్తం 323 వాహనాలు ఉన్నాయని అన్నారు. పోలీస్‌శాఖకు సంబంధించి కాలం చెల్లిన టైర్లు, బ్యాటరీలు, స్పేర్‌పార్ట్స్ ఉదయం 10 గంటలకు నుంచి వేలంపాటు ఉంటుందని చెప్పారు. మరింత సమాచారం కోసం 8712682145 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం



*లక్ష్మీదేవిపల్లి, జూన్ 14 - ప్రభాతవార్త:*

మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీ ఇందిరానగర్‌కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో 1వ తరగతిలో చేరిన విద్యార్థులకు శుక్రవారం సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షురాలు, సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ పాల్గొని చిన్నారులతో అక్షరాలు దిద్దించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్, పాఠశాల హెచ్ఎం జోనయతిరాణి, వట్టికొండ సాంబశివరావు, సతీష్, పంచాయతీ కార్యదరశ్శి వెంకటేశ్వరరావు, అంగన్‌వాడీ టీచర్లు పుష్ప, అంజలి, ఇన్నయ్య, జానకీ, స్రవంతి, రాధిక, స్వప్న, కల్యాణి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో అక్షరాభ్యాసం



*జూలూరుపాడు, జూన్ 14 - ప్రభాతవార్త:*

మండలకేంద్రంలోని పెండ్యాల భాగ్యమ్మ మెమోరియల్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఎంఈవో గుగులోత్ వెంకట్, కాంప్లెక్స్ హెచ్ఎం లక్ష్మీనరసయ్యలు పాల్గొని పిల్లలతో అక్షరాలు దిద్దించారు. అనంతరం ఏకరూప దుస్తులు అందించారు. ఈ కార్యక్రమంలో గీత, భాస్కర్, విజయలక్ష్మీ, స్వర్ణ, సీతారాములు, బానోత్ నేతాజీ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

*జూలూరుపాడు, జూన్ 14 - ప్రభాతవార్త:*

మండలంలో సబ్ స్టేషన్ల మరమ్మతుల దృష్ట్యా శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని మండల విద్యుత్‌శాఖ ఏఈ సతీస్ తెలిపారు. జూలూరుపాడు, పడమటి నర్సాపురం, పాపకొల్లు సబ్ స్టేషన్ల పరిధిలో ఉన్న వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని, ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అంతరాయం ఉంటుందని సహకరించాలని కోరారు.

## గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి

*దుగ్గొండి, జూన్ 14, ప్రభాతవార్త*

మండలంలోని పోనకల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఇటుకాల సాంబయ్య గుండెపోటుతో శుక్రవారం మృతిచెందారన్నారు. శుక్రవారం ఉదయం తన వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చారన్నారు. చాతిలో నొప్పి రావడంతో ఆసుపత్రికి తరళిస్తున్న క్రమంలో మార్గమధ్యలో మృతిచెందాడన్నారు. మృతునికి భార్య కుమారులు ఉన్నారన్నారు.

# హనుమకొండ రెడ్‌క్రాస్ బ్లడ్ సెంటర్‌కు తెలంగాణ రాష్ట్రంలో ద్వితీయ స్థానం



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: ప్రపంచ రక్తదాత దినోత్సవం జూన్ 14 సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ రాజభవన్ సాంస్కృతి కమ్యూనిటీ హాల్‌లో ముందుగా తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదాతలను అభినందించారు. అనంతరం సమాజంలో రక్తదాతలను మోటివేట్ చేసి రక్తదాన శిబిరాలను నిర్వహించే వారికి, ఉత్తమ రక్త దాతలుగా ఎంపికైన వారికి అవార్డులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసటి హనుమకొండ జిల్లాకు ఆరు రాష్ట్ర అవార్డులు వరించాయి. హనుమకొండ రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్‌కు తెలంగాణ రాష్ట్రంలో ద్వితీయ స్థానం అవార్డు వరించింది. ఈ అవార్డు హనుమకొండ రెడ్ క్రాస్ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు, ఈవీ శ్రీనివాసరవు అందుకున్నారు. దేశిని లక్ష్మీనారాయణ, వాకర్స్ అసోసియేషన్ ఇంటర్నేషనల్ చీఫ్ కోఆర్డినేటర్, హనుమకొండ, స్వచ్ఛందంగా రక్తదాన శిబిరాలు నిర్వహణకు గాను, కళాశాలల నుండి డా.సిహెచ్ వాహిని దేవి, డైరెక్టర్ వాగ్దేవి గ్రూప్స్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్, కళాశాలల నుండి సతీష్ చంద్ర ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, కిట్స్ కళాశాల, వరంగల్, డోపిడిల్స్ హైస్కూల్ నర్సంపేట నుండి నరేందర్, ప్రభుత్వ సంస్థల నుండి ఆకవరం శ్రీనివాస్, ఎక్కువసార్లు రక్తదానం చేసిన రక్తదాతలు విష్ణువర్ధన్, కన్నెరాజు రాష్ట్ర అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలను రెడ్ క్రాస్ పాలకవర్గం అభినందించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, తెలంగాణ రెడ్ క్రాస్ సొసైటి చైర్మన్ అజయ్ మిశ్రా, ప్రిన్సిపాల్ సెక్రటరి హెల్త్ మెడికల్ ఫ్యామిలీ వెల్ఫేర్ క్రిస్టినా జెడ్ చోంగ్తూ ఐఏఎస్, కమీషనర్ హెల్త్ మెడికల్, ఫ్యామిలీ వెల్ఫేర్ కర్ణన్ ఐఏఎస్, మానుకొండూరు ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ, ఐఆర్సీఎస్ స్టేట్ జనరల్ సెక్రటరి కే.మదన్‌మోహన్‌రావు, బొద్దిరెడ్డి సతీష్‌రెడ్డి, ఓఎస్ రెడ్డి, ఎం. రమేష్, జిల్లా చైర్మన్లు, కన్వీనర్లు, రాష్ట్ర పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ కడియం కావ్యను కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

పర్వతగిరి, జూన్ 14, ప్రభాతవార్త



వరంగల్ పార్లమెంట్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యని శుక్రవారం వారి స్వగృహంలో కలిసి పార్లమెంట్ ఎన్నికల్లో ఘన విజయం సాధించినందున వారికి పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపి యూత్ నాయకులరాలిగా యూత్ కాంగ్రెస్ నాయకులకు తమ సహాయ సహకారాలు అందించాలని యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పుల్లూరి దిలీప్ గౌడ్ వారిని కోరారు. వారి వెంట యువజన కాంగ్రెస్ కార్యదర్శి బొక్కల ప్రమోద్, మండల నాయకులు రాజేష్, వంశీ పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఘనంగా రక్తదాన దినోత్సవం

ప్రభాతవార్త-సుబేదారి:



హనుమకొండ సుబేదారిలోని రెడ్ క్రాస్ భవన్‌లో ప్రపంచ రక్తదాత దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ సిక్తాపట్నాయక్ పాల్గొని రెడ్ క్రాస్ సొసైటీలోని జనరిక్ మందుల షాపు, తలసేమియా సెంటర్లను సందర్శించి తలసేమియాతో బాధపడుతున్న పిల్లలతో మాట్లాడి వారికి పండ్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కార్యవర్గ సభ్యుడు డాక్టర్ విజయచందర్‌రెడ్డి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సామ్రాజ్య వాదుల గుండెల్లో వణుకు పుట్టించిన విప్లవ శిఖరం చేగువేర

## -ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఊట్కూరి ప్రణీత్ గౌడ్,భాషాబోయిన సంతోష్

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:



సామ్రాజ్యవాదుల గుండెల్లో దడ పుట్టించిన విప్లవ ధ్రువతార చేగువేరా అని, ఆయన ఉద్యమ పోరాట స్ఫూర్తితో నేటి విద్య, ఉపాధి, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న పాలకులపై ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఊట్కూరి ప్రణీత్ గౌడ్, భాషాబోయిన సంతోష్ అన్నారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో బాలసముద్రంలోని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో చేగువేరా 96వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ 1928 జూన్ 14న అర్జెంటీనాలో జన్మించిన చేగువేరా వైద్య, ఇంజనీరింగ్ విద్యలను అభ్యసించి ఆనాటి కాలంలో లాటిన్ అమెరికా సామ్రాజ్య వాదం ప్రజలపై చేస్తున్న దుశ్చర్యలకు వ్యతిరేకంగా పోరాటం స్వాతంత్ర్య రావడం ముఖ్య పాత్ర పోషించి ఆ దేశానికి మంత్రి అయ్యారని, బొలివియా దేశం స్వాతంత్ర్య కోసం క్యూబాలో మంత్రి పదవిని త్యాగం చేసి బొలివియా దేశం కోసం అమెరికా సామ్రాజ్యపై అసమాన పోరాటం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్, కుక్కల కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి కసరబోయిన రవితేజ, జిల్లా సమితి సభ్యులు కుంటి పవన్, శ్రీపతి వినయ్, రాజు, రమేష్, అనిల్, సునీల్‌లు పాల్గొన్నారు.

# కడియం శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపిడిఓ



పర్వతగిరి, జూన్ 14, ప్రభాతవార్త

నూతనంగా ఎన్నిక కాబడిన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావని మరియు స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరిని శుక్రవారం పర్వతగిరి ఎంపిడిఓ యం.శంకర్ నాయక్, ఎంపిఓ పాక శ్రీనివాస్, ఏపిఓ సుశీల్ కుమార్, సూపరిడెంటెడ్ అయేషా పర్వీన్,పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ మరియు కార్యాలయ సిబ్బంది రాంప్రసాద్‌లు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వరంగల్-2 డిపోలో ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రభాతవార్త- బాలసముద్రం:



టీజీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ 11వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు వరంగల్-2 డిపో కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని యూనియన్ నాయకులు డిపోలోని కార్మికులకు పండ్ల పంపిణీ చేశారు. రాష్ట్ర కార్యదర్శి వీకే స్వామి, రీజియన్ కార్యదర్శి మాటూరి శ్రీనివాస్, మాటూరి శ్రీనివాస్, డిపో అధ్యక్ష కార్యదర్శులు వేమునూరి బుచ్చయ్య, పసునూరి రవీందర్, వరంగల్ వన్ డిపో అధ్యక్ష కార్యదర్శులు, జి.అశోక్, బి.ఎల్లయ్య, కార్మికులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థులకు నాణ్యమైన విద్య భోజనం అందించాలి



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: జిల్లాలో గురుకుల హాస్టల్స్‌లో చదువు తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన భోసం ఏర్పాటు చేయా లని ఏబీవీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్సీవో విద్యారాణికి వినతిపత్రం అనంతరం జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ హాస్టల్‌లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం విద్య అందించకుండా విద్యార్థులకు సరైన వసుతులు కల్పించడంలో అధికారులు విఫలం అయ్యారని మంద నరేష్ అన్నారు. ఎప్పటికప్పుడు హాస్టల్స్‌ని సందర్శించి విద్యార్థుల సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులు తెలుసుకొని వారి సమస్యలు పరిష్కరించాలని మంద నరేష్ అన్నారు. అదేవిధంగా గురుకుల హాస్టల్స్‌లో టెండర్‌లు వేసిన టెండర్ దారులు విద్యార్థులకు అందుబాటులో ఉండకుండా అన్యాయం చేస్తున్నారని అలాంటి వారిని గుర్తించి వారి టెండర్స్‌నీ బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని అన్నారు. విద్యార్థులకు అన్యాయం చేసే జిల్లాలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీఎస్ఎఫ్ నాయకులు దార సురేష్, ఇప్ప భరత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# టీజీ ఐసెట్-2024 ఫలితాలు విడుదల

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 14 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన టీజీ ఐసెట్ -2024 ఫలితాలను హైదరాబాద్‌లో తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య లింబాద్రి కేయూ వైస్‌ఛాన్సలర్ వాకాటి కరుణ ఐఎఎస్, వైస్ చైర్మన్లు ఆచార్య వెంకటరమణ, ఆచార్య మహమూద్, ఆచార్య శ్రీరామ్ వెంకటేశ్, కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, టీజీ ఐసెట్ కన్వీనర్ ఆచార్య ఎస్.నరసింహాచారి శుక్రవారం విడుదల చేశారు. 2024-25 అకాడమిక్ సంవత్సరానికి గాను ఎంబీఏ, ఎంసీఏ ప్రవేశాలకు అర్హత పరీక్షను కేయూ ఆధ్వర్యంలో నిర్వహించారు. టీజీ ఐసెట్ పరీక్షకు 86,156మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోగా వారిలో 77,942మంది పరీక్షకు హాజరైనారు. హాజరైన వారిలో 71,647మంది విద్యార్థులు అర్హత సాధించారని ఐసెట్ కన్వీనర్ ఆచార్య ఎస్.నరసింహాచారి తెలిపారు. ఈ కార్యక్రమంలో కేయూ ఆచార్యులు ఆచార్య రాజేందర్, ఆచార్య అమరవేణి తదితరులు పాల్గొన్నారు.

# నేడు కేయూలో ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ప్రోగ్రాం ముగింపు

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 14 ప్రభాతవార్త :

కేయూ లో ప్రభు త్వ పాలిటెక్నిక్ భౌతిక శాస్త్రం, ఇంగ్లీష్, రసాయన శాస్త్రం, గణిత శాస్త్ర అధ్యా పకు లకు నిర్వహి స్తు న్న మూడువారాల ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ప్రోగ్రాం ముగింపు కార్యక్రమం 15వ తేదీ మధ్యాహ్నం విశ్వవిద్యాలయ గణిత శాస్త్ర విభాగ సెమినార్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్, ముగింపు కార్యక్రమ అధ్యక్షులు ఆచార్య బి.సురేష్‌లాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్‌ఛాన్సలర్ ఇన్‌చార్జి వాకాటి కరుణ ఐఎఎస్ హాజరవుతున్నారని, అతిథులుగా రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, రసాయన శాస్త్ర విభాగ అధిపతి ఆచార్య టి.సవితా జ్యోత్స్న, ఇంగ్లీష్ విభాగ అధిపతి డాక్టర్ బి.దీపాజ్యోతి, ఫిజిక్స్ విభాగ అధిపతి డాక్టర్ జి.మంజుల, గణితశాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ ఆర్.భార్గవి శర్మ ఉన్నారని తెలిపారు.

# నిధులు లేక నీరసంగా జీపీలు

-ఎనిమిది నెలల నుంచి రాని డబ్బులు- సొంత నిధులతో పనులు చేస్తున్న పంచాయితీ కార్యదర్శులు

- బిల్లులు రాక ఆర్థికంగా సతమతం-కేంద్ర, రాష్ట్ర, ఆర్థిక సంఘాల నుంచి సాయం కరువు






**కారేపలి, జూన్ 14, ప్రభాతవార్త :**

సింగరేణి మండలంలో నేడు 41గ్రామ పంచాయితీలకు నిధుల కొరత వేధిస్తోంది. గత 2సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులు 6నెలలుగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేయాల్సిన గ్రాంట్లు గ్రామ పంచాయితీలకు చేరకపోవడంతో నేడు పంచాయితీలు పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. గత ప్రభుత్వం అభివృద్ధి పనుల పేరుతో మాజీ స్పంచులను ఒత్తిడిలకు గురిచేసి పూర్తి చేసిన పనులకు రూ. లక్షలు బిల్లులు చెల్లించకపోవడంతో మాజీ సర్పంచుల పరిస్థితి దుబ్బరంగా మారింది. ఇకపోతే ప్రభుత్వం నుంచి డబ్బులు రాకపోవడంతో పారిశుద్ధ్య పనులకు పైసలు లేక ఇబ్బందులు తప్పడం లేదు. కొన్ని నెలలుగా పంచాయితీలకు ప్రభుత్వంనిధులు మంజూరు చేయకపోతుండడంతో గ్రామాల్లో రోజు వారి పనులకు సర్పంచ్లు 15వ ఆర్థిక సంఘం నిధులపైనే ఆదారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. మంజూరైన అరకొర నిధులు కూడా సిబ్బంది జీతభత్యాలకే సరిపోతున్నాయి. అయితే రూ. లక్షలు ఖర్చు చేసి ఎన్నికైన మాజీ సర్పంచులు, గ్రామ పంచాయితీల్లో పెండింగ్ బిల్లుల మంజూరులో జాప్యం పల్లెల అభివృద్ధిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. గ్రామ పంచాయితీలకు ట్రాక్టర్లు ఉన్న డీజిల్ పోయడానికి పైసలు లేక చిన్న పంచాయితీలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. చిన్న పంచాయితీల పరిస్థితి దారుణంగా ఉంది. పంచాయితీలలో పనులు చేయకపోతే గ్రామస్తులు పంచాయితీ కార్యదర్శులను నిలదీస్తుంటే ఏమి సమాధానం చెప్పాలో అర్థం కాక త్రిశంకు స్వర్గంలో కార్యదర్శుల పరిస్థితి మారింది. పంచాయితీలకు వచ్చే ఆదాయ వనరులు తగ్గింపోవడంతో పనులు చేయించేందుకు కార్యదర్శులు అనేక తంటాలు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. జీతాలకు ఇబ్బందులు సింగరేణి మండలంలో పాత గ్రామ పంచాయితీలకు మాత్రమే సొంత భవనాలు ఉన్నాయి. కొత్త గ్రామ పంచాయితీలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. ఇటీవిల ప్రభుత్వం నూతన పంచాయితీ భవనాలకు నిధులు మంజూరు చేయడంతో బజ్జతండా పాత కమలాపురం పంచాయితీ భవనాలు పూర్తి అయ్యి ప్రారంభోత్సవాలు జరిగిన ఇంత వరకు నిధులు విడుదల కాలేదు. దీనికితోడు సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. తాత్కాలిక సిబ్బందిని ఏర్పాటు చేసుకోని జీతాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. పంచాయితీల్లో ఆదాయం తక్కువ ఉండడంతో సిబ్బంది జీతాల చెల్లింపు కూడా కష్టమవుతోంది. పెద్ద పంచాయితీల్లో ఇంటి పన్నుల ఆదాయంతో సిబ్బంది జీతభత్యాలు మాత్రం చెల్లించగలుగుతున్నారు. పన్నుల ఆదాయం తక్కువగా ఉన్న చోట మాత్రం ఇబ్బందులు తప్పటం లేదు. ఇక చిన్న పంచాయితీల పరిస్థితి మాత్రం మరీ దారుణం. ఎస్సీ, ఎస్టీ జనాభా ఎక్కువ కలిగిన పంచాయితీలకు నిదులిస్తున్న ప్రభుత్వం. వారి జనాభా తక్కువ ఉన్న పంచాయితీలు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ఈజీఎస్ నిధులే దిక్కు. గ్రామాల్లో ఏ అభివృద్ధి పనులు జరగాలన్నా.... ఉపాధి హామీ పథకం నిదులే ఆధారంగా కనిపిస్తున్నాయి. గ్రామాల్లో పంచాయితీ భవనాలు, సీసీ రోడ్ల నిర్మాణం ఉపాధి హామీ నిధులతోనే జరుగుతున్నాయి. గ్రామాల్లో ప్రతీ పనికి ఉపాధి హామీ నిదులపైనే ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది. ఆ నిధులు కూడా సకాలంలో విడుదల కాకపోవడంతో మాజీ సర్పంచులు, మెటీరియల్ సరఫరా చేసిన కాంట్రాక్టర్లు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో కొత్త పనులు చేయడానికి ఎవ్వరూ ముందుకు రావడం లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీలకు విడుదల చేయాల్సిన నిధులు మంజూరు చేయడంతో పాటు కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ అందితేనే పంచాయితీల ప్రధాన ఆర్థిక సమస్యలు తొలగిపోయి పంచాయితీలు అభివృద్ధి పథంలో ముందంజలో ఉంటాయి.

## నేడు అశ్వారావుపేటలో

# పామాయిల్ రైతుల రాష్ట్ర సదస్సు

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

**పామాయిల్ రైతులు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు చింతనిప్పు చలపతిరావు**



**వైరా, జూన్14,ప్రభాతవార్త:**

పామాయిల్ సాగు రైతులు రాష్ట్ర సదస్సు శనివారం అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో జరుగుతుందని పామాయిల్ సాగు రైతులు జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, పామాయిల్ సాగు రైతులు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు చింతనిప్పు చలపతిరావు కోరారు. వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో మల్లెంపాటి రామారావు అధ్యక్షతన జరిగిన రైతు సంఘం విస్తృత సమావేశంలో రాంబాబు, చలపతిరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు చేయాలని విస్తృత ప్రచారం చేస్తుందని, కాని పామాయిల్ ధర అంతర్జాతీయ మారర్కెట్‌లో హెచ్చుతగ్గులతో ముడిపెట్టడం ద్వారా గతంలో టన్ను పామాయిల్ గెలలు రూ.23వేలు ఉండగా ప్రస్తుతం రూ.13400లకు పడిపోయిందని, విదేశి దిగుమతి 40% నుంచి 6% కు కేంద్ర ప్రభుత్వం తగ్గించడం వలన రైతులకు ధర విషయంలో తీవ్రంగా నష్టపోతునానసరని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించే సబ్సిడీలు సకాలంలో విడుదల చేయడం లేదని, ఎండాకాలంలో అగ్ని ప్రమాదం వలన పామాయిల్ తోటలు దగ్ధం అవడం వలన కోట్ల రూపాయలు నష్టం వాటిల్లిందని, పామాయిల్ సాగు విషయంలో సమగ్ర విధానం రూపొందించాలని కనీస మద్దతు ధర టన్నుకు రూ.20వేలు ప్రభుత్వం నిర్ణయం చేయాలని, పంటల భీమా కల్పించాలని కోరారు. శనివారం జరిగే రాష్ట్ర సదసునస జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వనమా చిన్న సత్యనారాయణ, పామాయిల్ రైతులు సంక్రాంతి పురుషోత్తం, వడ్లమూడి మధు, పాసంగులపాటి చలపతిరావు, మాడపాటి మల్లికార్జున్‌రావు, రైతు సంఘం నాయకులు హరి వెంకటేశ్వరరావు, బెజవాడ వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

### మాణిక్యారంలో ముమ్మరంగా పారిశుద్ధ్యం పనులు



**కారేపల్లి, జూన్ 14, ప్రభాతవార్త :**

కారేపల్లి మండలం మాణిక్యారం గ్రామ పంచాయితీలో శుక్రవారం ముమ్మరంగా పారిశుద్ధ్యం పనులు చేపట్టారు. దేవుని గుడి తండాలో సైడ్ కాల్వలలో ఉన్న చెత్త చెదారాన్ని, మురికి నీటిని తొలగించి, కాల్వలో సక్రమంగా నీరు పారేలా గ్రామ పంచాయితీ సిబ్బంది చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శి దేవి మాట్లాడుతూ... వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామ పంచాయితీలో పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. గ్రామంలోని ఇండ్లలో, వీదులలో చెత్తను ఏ రోజుకు ఆ రోజు గ్రామ పంచాయితీ ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలు కూడా తమ ఇంటిని, పరిసరాలకు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి పరిసరాలలో మీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, తద్వారా రోగాల బారిన పడకుండా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది బానోత్ కిరణ్, భూక్యా మధు, పోతర్ల మోహన్‌రావులు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ గెలుపుకు నవీన్‌నాయక్ కృషి మరువలేనిది

**కారేపల్లి, జూన్ 14, ప్రభాతవార్త :**



అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపు కోసం వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ ముఖ్య అనుచరుడు, యువజన కాంగ్రెస్ నాయకుడు గుగులోత్ నవీన్‌నాయక్ చేసిన కృషి మరువలేనిదని కారేపల్లి శ్రీ వెంకటేశ్వర (సంత) దేవాలయ చైర్మన్ అడ్డగోడ కొనియాడారు. కారేపల్లి మండలం పోలంపల్లిలో శుక్రవారం యువజన కాంగ్రెస్ నాయకుడు గుగులోత్ నవీన్‌నాయక్ జన్మధిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంత చైర్మన్ మాట్లాడుతూ.... నీవన్‌కు కాంగ్రెస్ పార్టీలో ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉందని, ఆయన చేసే సేవా కార్యక్రమాలే ఆయనను ఉన్నత స్థానానికి తీసుకువెళ్ధాయన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర స్వామి (సంత) చూర్మన్ అడ్డగోడ ఐలయ్యతో పాటు సొసైటీ డైరెక్టర్ బానోత్ హీరాలాల్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుగులోత్ భీముడు నాయక్, గుగులోత్ బాబు, బోడ సెట్ రామ్, మైనార్టీ నాయకుడు గౌస్, గుగులోత్ వంశీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన దినోత్సవం సందర్భంగా రక్తదాతలకు సన్మానం

*నర్సంపేట, జూన్ 14, ప్రభాతవార్త*



ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా శానబోయిన రాజ్‌కుమార్‌ని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి వారి ఆధ్వర్యంలో రక్తదాతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలానికి చెందిన బ్లడ్ డొనేషన్ మోటివేటర్ శానబోయిన రాజ్‌కుమార్‌ని సన్మానించి కలెక్టర్ సిక్తాపట్నాయక్, రెడ్‌క్రాస్ కమిటీ సభ్యులు శానబోయిన రాజ్‌కుమార్ మాట్లాడుతూ ప్రపంచ రక్తదాతల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గత పది సంవత్సరాలుగా దుగ్గొండి మండల యువతతో పాటు నర్సంపేట నియోజకవర్గంలోని వివిధ మండలాల శ్రేయోభిలాషులు, యువకుల సహకారంతో దరిదాపుల 2000 యూనిట్ల రక్తాన్ని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటికి (ఐఆర్‌సీఎస్), ఎంజీఎం(ఎంజీఎం) వారికి అందించడానికి ముందు ఉండి నడిపించిన నా సహచర మిత్రులకు, నాయకులకు ప్రత్యేకించి రక్తదాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. రక్తదాన శిబిరాలను నిర్వహించడమే కాకుండా అత్యవసర పరిస్థితుల్లో ఉన్నటువంటి పేషెంట్స్‌కి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి, ఎంజీఎం ద్వారా వారికి రక్తాన్ని తిరిగి ఇచ్చే విధంగా కృషి చేయడం జరిగింది. యూత్ ఫర్ స్వచ్ఛ దుగ్గొండి బాధ్యులకు ఎన్నారై మిత్రులకు, స్వచ్ఛంద సంస్థల బాధ్యులకు, టీపీడీయూ ఆటో డ్రైవర్ సోదరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నేషన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ పరీక్షను వ్రాతపూర్వకంగా నిర్వహించాలి

*నర్సంపేట, జూన్ 14, ప్రభాతవార్త*



ఆశా వర్కర్లకు నిర్వహించే ఎన్ఐఓఎస్ పరీక్ష నుండి మినహాయింపు ఇవ్వాలని లేదా రాతపూర్వకంగా నిర్వహించాలని కోరుతూ ఆశా వర్కర్ల యూనియన్(బీఆర్‌టీయూ అనుబంధం) బీఆర్‌టీయు వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బందారి మంజుల ఆధ్వర్యంలో వరంగల్ డీఎంఅండ్‌హెచ్‌వో వెంకటరమణకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాల క్రితం ఆశా వర్కర్ పనిచేయడానికి ఎవరు ముందుకు రాని సమయంలో ఏడవ తరగతి చదువుతో చాలు అని 40 రోజుల ట్రేనింగ్ ఇచ్చి ఆశాలను నియామకం చేశారని, నాటి నుండి నేటి వరకు అన్ని నరకాల విధులను నిర్వహిస్తూ వస్తున్నారని ఇప్పుడు కొత్తగా కంప్యూటర్ ఆన్లైన్లో పరీక్ష నిర్వహిస్తే ఎలా వారికి అవగాహన ఉంటుందని అన్నారు. ఆన్లైన్లో కాకుండా పరీక్షను వ్రాతపూర్వకంగా నిర్వహించాలని కోరారు. గత ప్రభుత్వంలో ఆశలకు ఒకటవ తేదిన ఆశ వర్కర్లకు తమ ఖాతాల్లో పారితోషకాలు పడేవని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి నెల పెండింగ్లో ఉన్నాయని అన్నారు. ప్రతి ఆశాకు 18వేల రూపాయల పారితోషికం ఇస్తానని హామీ ఇచ్చిందని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పై సమస్యల పరిష్కారం కోసం నేడు హైదరాబాద్‌లో వైద్య ఆరోగ్యశాఖ కమీషనర్ కార్యాలయంలో ముందు జరిగే ధర్నా కార్యక్రమంలో ఆశా వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కాల్వల లలిత, తడుగుల సంధ్య, మామిడాల రమ, విజయ, అనిత తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

*నర్సంపేట, జూన్ 14, ప్రభాతవార్త*

రక్తదాతల దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్‌రావు రక్తదాన చేశారు. మున్సిపాలిటీ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్ మాట్లాడుతూ ప్రస్తుత జీవన విధాన పరిస్థితుల్లో తలసేమియా వంటి వ్యాధులతో పాటు అనేక ప్రమాదాలతో ప్రాణాలు కోల్పోతున్న వారి కోసం 18 ఏళ్ల నుంచి 60 ఏళ్ల లోపు ఉన్న ప్రతి పౌరుడు రక్తదానం చేసి మరొకరి ప్రాణానికి దాత కావాలని తద్వారా ఒకరిని ఒకరు కాపాడుకున్న వాళ్లం అవుతామని అన్నారు. ఈ సందర్భంగా 25 సార్లు రక్తదానం చేసిన ఎర్రబోయిన రాజశేఖర్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సన్మానించారు.

## ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

### -ఏఐఎఫ్‌డీఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్

*నల్లబెల్లి, జూన్ 14, ప్రభాతవార్త*




ప్రైవేటు విద్యా సంస్థలు అధిక ఫీజులతో తల్లిదండ్రులను ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నాయని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య(ఏఐఎఫ్‌డీఎస్) జిల్లా కార్యదర్శి జన్ను రమేష్, నర్సంపేట డివిజన్ కార్యదర్శి మార్త నాగరాజులు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఆ సంఘ నాయకుల ఆధ్వర్యంలో పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎంఈవోకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, గుర్తింపులేని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం నిబంధనల ప్రకారం స్కూల్ యూనిఫామ్స్, పుస్తకాలు, పాఠశాలలో అమ్మకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులు దీనిపై నిఘా పెట్టాలన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతులు నెలకొల్పాలన్నారు. సామాన్యుడికి విద్య అందని ద్రాక్షలా మారిందని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌళిక వసతులు నెలకొల్పినప్పుడే అందరికి విద్య అందుతుందన్నారు. ప్రైవేటు స్కూలు బస్సులపై నిఘా ఉంచాలని పర్మిట్ లేని కాలం చెల్లిన వాహనాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. డ్రైవర్లకు ఫిట్నెస్ సరిగా ఉండేలా చూడాలన్నారు. అలాగే విద్యా హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. లేనియెడల విద్యార్థి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు అంజిత్, వంశీ రాకేషన, తదితరులు పాల్గొన్నారు.

## తల్లికి తలకొరివి పెట్టిన మతిస్థిమితం లేని కొడుకు

*చెన్నారావుపేట, జూన్ 14, ప్రభాతవార్త*



మండలంలోని జల్లి గ్రామంలోని కాట ఉప్పలయ్య భార్య ఎల్లమ్మ అనారోగ్యంతో చనిపోగా వారికి నలుగురు కూతుళ్ల ఒక కొడుకు ఉన్నారు. అతి పేద కుటుంబం కావున వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 25000 రూపాయలు మాజీ ఎంపిపి జక్క అశోక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఆర్‌సీ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్, మేరుగు బాబు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు యాట సుధాకర్, పెద్ద మనిషి కాట కుమారస్వామి, పిఎసిఎస్ డైరెక్టర్ డీ.కొమ్మాలు, సముద్రాల బిక్షపతి, మాజీ వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## క్రిమిసంహారక మందు తాగి వృద్ధురాలు మృతి

*దుగ్గొండి, జూన్ 14, ప్రభాతవార్త*

మండలంలోని కేశవపురం గ్రామానికి చెందిన చల్ల జయమ్మ(68) అనే వృద్ధురాలు క్రిమిసంహారక మందు తాగి మీతిచెందిన సంఘటన శుక్రవారం జరిగింది. కుమారుడు చల్లా మోహన్ పోలీసుల ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఇదే గ్రామానికి చెందిన చల్ల జయమ్మ గత 20 సంవత్సరాల నుండి ఆరోగ్యం బాగలేదన్నారు. మానసికంగా బాధపడుతూ ఇంట్లో ఎవరు లేని సమయంలో క్రిమిసంహారక మందు తాగిందన్నారు. కుటుంబ సభ్యులు, వ్యవసాయ బావి వద్దకు పోయి పనులు ముగించుకొని ఇంటికి వచ్చే సరికి జయమ్మ నోట్లో నుండి మందు కక్కుతుందన్నారు. వెంటనే వరంగల్ ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందిందన్నారు. మృతురాలుకు ఇద్దరు కుమారులు ఉన్నారన్నారు. స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాగమయి



*కల్లూరు, జూన్ 14, ప్రభాతవార్త*

కల్లూరు మండలం, పేరువంచ గ్రామంలో శుక్రవారం జరిగిన భద్రం, వెంకట నర్సమ్మ కుమార్తెలు ఉమ, చామంతి నూతన వస్త్రాలంకరణలో వేడుకలో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి పాల్గొని, చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల, పేరువంచ గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి సిసికు రోడ్డు ప్రమాదం



*కల్లూరు, జూన్ 14, ప్రభాతవార్త*

కల్లూరు ఐకెపి కార్యాలయంలో సిసిగా పనిచేస్తున్న పానెం వెంకటేశ్వరరావుకు రోడ్డు ప్రమాదం జరగటంతో కాలు విరిగింది. అతన్ని వైద్యం నిమిత్తం తిరువూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా ఆయన్ను కల్లూరు ఐకెపి కార్యాలయం సిబ్బంది పరామర్శించారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*తల్లాడ, జూన్ 14, ప్రభాతవార్త*

తల్లాడ టౌన్ ఫీడర్‌లో మరమ్మత్తుల దృష్ట్యా శనివారం ఉదయం గం. 8.00ల నుండి మధ్యాహ్నం గం. 1.00ల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తల్లాడ ఏఈ రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. తల్లాడ, నారాయణపురం, మల్లారం గ్రామాలకు చెందిన విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## క్షయ వ్యాధిని నిర్మూలించాలి

*దుగ్గొండి, జూన్ 14, ప్రభాతవార్త*

క్షయ వ్యాదిని నిర్మూలించే దుకు పాటుపడాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఆశాలకు ఏఎన్ఎంలకు క్షయవ్యాది బీసీజీ వ్యాక్సీన్‌పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబి రోగస్తులను గుర్తించి బీసీజీ వ్యాక్సిన్‌ను వేయించాలన్నారు. 60 సంవత్సరాలు పైబడిన పొగ త్రాగిన షుగర్ వ్యాది ఉన్న క్షయ వ్యాది రాకుండా బీసీజీ వ్యాక్సిన్‌ను వేయించాలన్నారు. 2027 వరకు భారతదేశంలో క్షయవ్యాది రాకుండా నిర్మూలించాలన్నారు. క్షయవ్యాదిపై సిబ్బందికి అవగాహన కల్పించారు.

# పాలేరు పాతకాలువకు తాగునీటిని విడుదల చేయండి

## -ప్రజలను, రైతులను నిర్లక్ష్యం చేస్తే ఉద్యమిస్తాం

*నేలకొండపల్లి, జూన్ 14 (ప్రభాతవార్త):*
పాలేరు పాత కాలువకు వెంటనే తాగునీటిని విడుదల చేసి గొంతెండుతున్న ప్రజల దాహార్తిని తీర్చాలని తెలంగాణ రైతు సంఘం నేలకొండపల్లి మండల కార్యదర్శి రచ్చ నర్సింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. పాలేరు ప్రజలకు త్రాగునీరు లేకుండా ఖమ్మంకు నీటిని తరలిస్తూ పాలకులు వివక్ష చూపడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. శుక్రవారం రాజేశ్వరపురం గ్రామం వద్ద ఎండిపోతున్న పాలేరు పాత కాలువను ఆయన పరిశీలించారు. ఎడమ కాలువ ద్వారా ఖమ్మం, వైరా ప్రాంతాలకు నీటిని సరఫరా చేస్తున్న వైనాన్ని చూసి ఆయన తీవ్ర ఆవేదన చెందారు. ఆతర్వాత స్థానిక విలేకరులతో రచ్చ నర్సింమరావు మాట్లాడుతూ పాలేరు ప్రజల సాగునీటి, త్రాగునీటి అవసరాల కోసం నిర్మించిన పాలేరు రిజర్వాయర్ నుండి



ఎడమ కాలువ ద్వారా త్రాగునీటిని ఖమ్మంకు తరలించడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. గత యాసంగిలో కూడా పంటలు చేతికందే సమయంలో పాలేరు పాత కాలువ ద్వారా సాగునీటిని విడుదల చేయకపోతే కూసుమంచి, నేలకొండపల్లి మండలాలలో వేలాది ఎకరాలలో పంటలు ఎండిపోయి రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లిందని ఆయన చెప్పారు. ఇంత జరుగుతున్నా స్థానిక పాలేరు శాసనసభ్యుడు, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఏమాత్రం పట్టించుకోకపోవడం ధారుణమని ఆయన అన్నారు. ప్రజల నమ్మకాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వమ్ము చేసారని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. సాగునీరు లేక చివరికి త్రాగునీరు లేక ప్రజలు ఎలా బ్రతకాలంటూ ఆయన ప్రశ్నించారు. గతంలో పాలేరు రిజర్వాయర్‌లో డెడ్‌స్టోరేజ్‌లో ఉన్న సమయంలోలోనే ఇక్కడ గెలిచిన అప్పటి ఎమ్మెల్యే, మంత్రులు, సిపిఎం, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాటాల వలన ప్రజలకు త్రాగునీరు, సాగునీరు అందే విధంగా సరఫరాచేసే తగిన జాగ్రత్తలు తీసుకున్నారని ఆయన చెప్పారు. నేడు ఆపరిస్థితి లేకపోవడం, ఇక్కడి రైతుల పట్ల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిర్లక్ష్యంకు అద్దం పడుతుందని ఆయన చెప్పారు. ఇప్పటికైనా పాలేరు ఎమ్మెల్యే, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెంటనే స్పందించి పాలేరు పాత కాలువకు నీటిని విడుదల చేసి ప్రజల దాహార్తిని తీర్చాలని ఆయన డిమాండ్ చేసారు. లేని ఎడల రైతులను, ప్రజలను సమీకరించి పెద్దఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం నాయకులు మందడపు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నీటి సరఫరాకు తాత్కాలికంగా బ్రేక్

**ఈ నెల 15,16న నీటి సరఫరా నిలుపుదల**

## ఇల్లందు డిఈఈ డి.బాలాజీ

*కామేపల్లి, జూన్ 14 (ప్రభాతవార్త):*
మిషన్ భగీరథ వాటర్ సప్లైను ఈ నెల 15,16 తేదీలలో తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఇల్లందు మిషన్ భగీరథ గ్రిడ్ విభాగం డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ధరావత్ బాలాజీ శుక్రవారం తెలిపారు. తోగ్గూడెం వాటర్ ప్లాంట్‌లో మెయింటెనెన్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నందున 2రోజులు పాటు నీటి సరఫరా నిలిచిపోనుందని తెలిపారు. మెయింటెనెన్స్ పనులు పూర్తి కాగానే తిరిగి ఈ నెల 17నుండి వాటర్ సరఫరా





యధాతధంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ విషయాన్ని కామేపల్లి, ఇల్లందు, కారేపల్లి, గార్ల, బయ్యారం, టేకులపల్లి మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, పంచాయితీ స్పెషలాఫీసర్లు, పంచాయితీ కార్యదర్శులు, లోకల్ పంప్ ఆపరేటర్లు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

# విద్యుత్ కార్మికుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

## సీఎండీకి విన్నవించిన యూనియన్ అధ్యక్షులు ముడిక శ్రీనివాస్

*కామేపల్లి, జూన్ 14 (ప్రభాతవార్త):*
టీజీఎన్‌పిడీసీఎల్ సీఎండీని టీఎస్‌పిఈఈయు 1535 యూనియన్ నాయకులు శుక్రవారం కలిసి తెలంగాణ విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్నఉద్యోగ, కార్మిక, ఆర్టిజన్ సిబ్బంది దీర్ఘకాలిక సమస్యలను సత్వరమే పరిష్కరించి ఆదుకోవాలని ఆ సంఘం అధ్యక్షులు ముడిక శ్రీనివాస్ ఆధ్వర్యంలో విన్నవించారు. ప్రతి నెల1వ, తేదీన జీతాలను చెల్లించాలని, వైద్య సదుపాయం విషయంలో క్రెడిట్ కార్డు విధానాన్ని కొనసాగించాలని, కరువు భత్యము, ఏరియర్స్ ను విడుదల చేసి చెల్లించాలని కోరారు. రూ.కోటి ఇన్స్‌రెన్స్ పాలసీని ఇవ్వాలని, రాత పరీక్ష లేకుండా ఇంజనీర్లకు పదోన్నతులు కల్పించాలని అన్నారు. మెడికల్ బిల్లులు సైతం మంజూరు చేయాలని కోరారు. దీంతో సీఎండీ సానుకూలంగా స్పందించి




అనతి కాలంలోనే అట్టి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కంపెనీ అధ్యక్షులు ముడిక శ్రీనివాస్ తోపాటు కార్యదర్శి బివిఎస్ మూర్తి, బికె జిల్లా అధ్యక్షులు ఎస్ఎస్ఆర్ రాజు, ఖమ్మం జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు పొన్నెకల్లు సబ్ స్టేషన్‌లో మరమ్మత్తులు

**విద్యుత్ సరఫరాలో అంతరాయం**

**కొత్త లింగాల ఏఈ ఎన్.శ్రీనివాసులు**

*కామేపల్లి, జూన్ 14 (ప్రభాతవార్త):*
కామేపల్లి మండలం పొన్నెకల్లు సబ్ స్టేషన్ పరిధిలోని పొన్నెకల్ టౌన్ ఫీడర్, పొన్నెకల్ లిఫ్ట్ ఫీడర్, బండిపాడు ఫీడర్, పుల్లూరు ఫీడర్, వీర్ బంజారా ఫీడర్లకు, పొన్నెకల్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు, వ్యవసాయ మెటార్లకు, ఇండ్లకు శనివారం కరెంట్ నిలుపుదల చేయడం జరుగుతుందని కొత్త లింగాల ఏఈ ఎన్.శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. ఉదయం 9గంటల నుండి 10 గంటల వరకు 33కేవీ ఎస్ఎస్



పొన్నెకల్‌లో మరమ్మత్తు పనులు నిర్వహిస్తున్నందున కరెంట్ సరఫరా ఉండదని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు, రైతులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## సిపిఎం శిక్షణా తరగతులను జయప్రదం చేయండి



*నేలకొండపల్లి, జూన్ 14 (ప్రభాతవార్త):*
ఈ నెల 24,25వ తేదీలలో బోదులబండ గ్రామం నందు జరుగనున్న సిపిఎం పార్టీ రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి పిలుపు నిచ్చారు. శుక్రవారం రాజేశ్వరపురం గ్రామం నందు శిక్షణ తరగతుల సన్నాహక సమావేశం సిపిఎం నాయకుడు రాసాల నవీన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కేవి రామిరెడ్డి మాట్లాడుతూ సిపిఎం పార్టీ మండల కమిటి సభ్యులు, గ్రామశాఖ కార్యదర్శులు, శాఖ సభ్యులకు రెండు రోజుల పాటు సైద్దాంతిక రాజకీయ అవగాహన పై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన చెప్పారు. ప్రతి సభ్యుడు రాజకీయ సైద్దాంతిక అవగాహన పెంచుకుని తద్వారా వర్గ పోరాటాలను ముందుకు నడపాలని ఆయన చెప్పారు. ఈ శిక్షణా తరగతులను సిపిఎం పార్టీ శ్రేణులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం నాయకులు రచ్చ నర్సింహారావు, మందడపు మురళీకృష్ణ, రాసాల కనకయ్య, పొట్ల భాస్కరరావు, యలమద్ది లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

## 22 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం



*నేలకొండపల్లి, జూన్ 14 (ప్రభాతవార్త):*
నేలకొండపల్లి లోని సింగారెడ్డిపాలెం మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల నందు శుక్రవారం 22 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమంను నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా నేలకొండపల్లి గ్రామంకు చెందిన ప్రముఖుడు, ఆపాఠశాల పూర్వవిద్యార్ధి ఎన్‌విఎస్ఆర్ ప్రసాదు చిన్నారి విద్యార్ధులకు పలకలు, బలపాలను వితరణగా అందచేసారు. చిన్నారి విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.రమేష్, స్థానిక సింగారెడ్డిపాలెం ఎంపిపిఎస్ ప్రధానోపాధ్యాయుడు హరి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్ధుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం పై నేడు మండల స్థాయి అధికారుల సమావేశం

*కామేపల్లి, జూన్ 14 (ప్రభాతవార్త):*



జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం పై కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం 2గంటలకు మండల స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ నెల్లూరి చందన శుక్రవారం తెలిపారు. ఈ నెల 20న మండల వ్యాప్తంగా నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం విజయవంతంపై సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల స్థాయి అధికారులు ఈ సమావేశంలో పాల్గొనాలని ఆమె కోరారు.

# ప్రాజెక్టులకు భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

## అధికారుల సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఆదేశాలు





*ఖమ్మం, జూన్ 14, ప్రభాతవార్త:*
జిల్లాలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాలో చేపట్టిన రైల్వే,జాతీయ రహదారులు,నీటి పారుదల ప్రాజెక్టుల భూసేకరణ పురోగతిపై అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టులకు సంబంధించి వాస్తవ అవసరం మేరకు భూసేకరణ చేపట్టాలన్నారు. మూడో రైల్వేలైన్‌కు సంబంధించి జిల్లాలో 59.17హెక్టార్ల భూసేకరణ జరపాల్సి ఉండగా 54.28 హెక్టార్లకు అవార్డ్ పాస్ చేసి, భూమిని స్వాదీనం చేసుకొని, రైల్వేలకు అప్పగించినట్లు తెలిపారు. మిగులు 4.11 హెక్టార్లకు గాను చర్యలు వేగవంతం చేసి మూడో లైన్ పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. డోర్నకల్ జంక్షన్, భద్రాచలం రోడ్ జంక్షన్‌ల మధ్య రైల్వే డంబ్లింగ్ లైన్ ప్రాజెక్టుకు సంబంధించి సింగరేణి మండలం కమలాపురం,పోచారం, సింగరేణి కారేపల్లి, కోమట్లగూడెం, రేలకాయలపల్లి గ్రామాల్లో 57.045ఎకరాల భూసేకరణకు గాను జెఎంఎస్ సర్వే ప్రక్రియ చేపట్టి పిఎన్ పబ్లిస్ చేయాలన్నారు. రఘునాథపాలెం మండలం పాపటపల్లి చింతకాని మండలం బస్వాపురం, నాగులవంచ, పాతర్లపాడు, ఎర్రుపాలెం మండలం, ఎర్రుపాలెం వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణాలకు భూసేకరణ ప్రక్రియ పూర్తి చేసి, రైల్వేలకు అప్పగించాలన్నారు. ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ప్యాకేజి-1 కొరకు జిల్లాలో 548.08 ఎకరాల భూసేకరణకు గాను, 507.2925 ఎకరాలకు ఆవార్డ్ పాస్‌కాగా, రూ.144.84కోట్లు భూమి కోల్పోయిన రైతుల ఖాతాలకు జమచేసినట్లు ఆయన అన్నారు. ఇంకనూ 40.1875ఎకరాలకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇదే ప్రాజెక్ట్ ప్యాకేజి-2 క్రింద 424.19 ఎకరాల భూ సేకరణ అవసరం కాగా 407.0450ఎకరాలకు ఆవార్డ్ పాస్ చేసి, ఇప్పటివరకు రూ.98.34కోట్లు పరిహారం చెల్లించినట్లు ఇంకనూ 17.1450 ఎకరాల భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఖమ్మం దేవరపల్లి గ్రీన్‌ఫిల్డ్ నేషనల్ హైవే ప్యాకేజి 3 క్రింద 383.3325 ఎకరాల భూసేకరణకు గాను 371.1200ఎకరాలకు ఆవార్డ్ పాస్ చేసి, రైతుల ఖాతాలలో రూ.88.94కోట్ల పరిహారం జమచేశామన్నారు. మిగులు 12.2125 ఎకరాల భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు (పాలేరు లింక్ కెనాల్ ) క్రింద ఏన్కూరు, కామేపల్లి, సింగరేణి, తిరుమలాయపాలెం, కూసుమంచి మండలాల్లో 1717.34ఎకరాల భూసేకరణకుగానూ 1569.39ఎకరాలకు ఆవార్డ్ పాస్ చేసి,ఇప్పటివరకు భూ పరిహారం క్రింద రూ.93.39కోట్లు, నిర్మాణాల పరిహారం క్రింద రూ.7.30కోట్లు విడుదల అయినట్లు ఆయన తెలిపారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ (సత్తుపల్లి ట్రంక్ కెనాల్) క్రింద 330.15ఎకరాల భూసేకరణకు గాను 325.30ఎకరాలకు ఆవార్డ్ పాస్ చేసి, రూ.19.59కోట్లు పరిహారం క్రింద ఇప్పటికి విడుదల చేసినట్లు ఆయన అన్నారు. ఏన్కూరు వద్ద 18ఎల్ కెనాల్, బుగ్గవాగు ప్రాజెక్టుల భూసేకరణ వేగవంతం చేయాలన్నారు. మున్నేరు రిటైనింగ్‌వాల్ కొరకు 190.16ఎకరాల భూసేకరణ ప్రక్రియ క్షేత్రస్థాయి తనిఖీలు చేసి పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఆయిల్ పామ్ ఇండస్ట్రీ రోడ్ల విస్తరణ, ఆర్‌యుబి,గోడౌన్ల నిర్మాణం, సింగరేణి కాలరీస్ కంపెనీకి సంబంధించి జెవిఆర్, ఓసిపి కిష్టారం ఓసిపి ప్రాజెక్టులకు కావాల్సిన భూసేకరణ పనుల్లో వేగం పెంచి,జాయింట్ సర్వేలు పూర్తిచేసి ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టుల పూర్తితో రవాణా, సాగునీటి వ్యవస్థ బలపడి,జిల్లా అభివృద్ధి పథంలో పయనిస్తోందని, అభివృద్ధికి సహకరించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, ఆర్డీవోలు జి.గణేష్, ఎల్.రాజేందర్, సర్వేఅండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, మైనింగ్ ఏడి సాయినాథ్, జాతీయ రహదారులు, రోడ్లు భవనాల ఇరిగేషన్, మున్సిపల్ రైల్వేశాఖల అధికారులు, జిల్లాలోని తహాశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# రథయాత్ర మహోత్సవానికి మంత్రి తుమ్మలకు ఆహ్వానం



*ఖమ్మం కల్చరల్, జూన్ 14, ప్రభాతవార్త:*
ఇస్కాన్ ఖమ్మం ఆధ్వర్యంలో జూలై10న బుధవారం రోజున అంగరంగ వైభవంగా శ్రీజగన్నాథ్ రథయాత్ర మహమహోత్సవం నిర్వహిస్తుండగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరుకావాలని జగన్నాథ భక్త బృందం సభ్యులు కోరారు. ఇందుకోసం మంత్రి తుమ్మలకు ఆహ్వానం అందించారు. 10వ తేదిన మధ్యాహ్నం 12.00గంటలకు వర్తక సంఘం నుండి మొదలై వైరా రోడ్ మీదుగా రోటరినగర్ రాజరాజేశ్వరి దేవస్థానం ఫంక్షన్‌హాల్ నందు సాయంత్రం 6గంటలకు ముగియనున్నదన్నారు. సాయంత్రం 6 నుండి 8గంటల వరకు భజనలు, శ్రీజగన్నాద్‌లీల కథ, మహారతిమహాప్రసాద వితరణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇస్కాన్ బృందం ఖమ్మం అక్షయ పాత్ర ఆధ్వర్యంలో రోగులు,పేదలు, రైతులు, మార్కెట్ హమాలీలు, వివిధ పనుల నిమిత్తం ఖమ్మం వచ్చిన వారికి అక్షయపాత్ర ఆధ్వర్యంలో వరంగల్ నుండి తీసుకొచ్చి బోజనం అందిస్తున్నారు. ఈ క్రమంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ ఇబ్బందులు తెలిసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మంలో కిచెన్‌షెడ్ ఏర్పాటు చేసి బోజనం తయారు చేసి వివిద వర్గాల వారికి అందించేలా చూడాలని కోరారు. ప్రభుత్వం తరుపున ఇస్కాన్ బృందానికి కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు.

## జలాంజనేయ స్వామి ఆధ్వర్యంలో మంత్రి తుమ్మల ప్రత్యేకపూజలు



*ఖమ్మం కల్చరల్,జూన్ 14, ప్రభాతవార్త:*
ఖమ్మం వైరారోడ్‌లోని జలాంజనేయస్వామి ఆలయ స్వర్ణోత్సవాలలో భాగంగా శుక్రవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి తుమ్మలను ఆలయం మర్యాదలతో ఆలయంలోకి తోడుకొని వచ్చారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆంజనేయస్వామిని వేడుకున్నారు. మంత్రితోపాటు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రేపు ప్రాంతీయ మహాసభకు తరలిరండి

*రఘునాథపాలెం, జూన్ 14, ప్రభాతవార్త:*
ఈనెల 16వతేదిన నిర్వహించ తలపెట్టిన ప్రాంతీయ మహాసభకు తరలిరావాలని ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎర్రబోయిన వెంకన్న పిలుపునిచ్చారు. ఈ మేరకు రఘునాథపాలెంలో మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ మహాసభల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సూచించారు. ఖమ్మంలోని రాంనరసయ్య కేంద్రంలో సోమవారం జరిగే ప్రాంతీయ మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నారాయణశంకర్, వెంకట్ నాగేశ్వరరావు, బోడ లాలు, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఊట్కూర్‌లో నూతన మందిర ప్రతిష్ఠ ఆరాధన

## పాస్టర్లకు సన్మానం





*కామేపల్లి, జూన్ 14 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామంలో ఇమ్మానుయేల్ నూతన మందిరం ప్రతిష్ట సందర్భంగా ఆరాధన ను శుక్రవారం సాంప్రదాయబద్దంగా అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించారు. కామేపల్లి, ఖమ్మం పాస్టర్స్ ఫెలోషిప్ సహకారంతో,సంఘ పెద్దలు, విశ్వాసులు, గ్రామస్తుల భాగస్వామ్యంతో ఆరాధన నిర్వహించారు. ఈ సందర్భంగా ఇమ్మానుయేల్ మినిస్ట్రీస్ ఖమ్మంకు చెందిన రెవ.ఎన్ విజయరాజు పాల్గొని క్రీస్తు సందేశాన్నిచ్చారు. పాస్టర్ పవన్‌పాల్ సారథ్యంలో నిర్వహించారు. మందిరం ప్రారంభోత్సవంను పురస్కరించుకుని స్థానిక సేవకులను ఫాస్టర్ ఫెలోషివ్, ముచ్చర్ల మాజీ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ తదితరులు సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, సంఘపెద్దలు,విశ్వాసులు, పాల్గొన్నారు.